నేటి దినపత్రిక
సూర్య
మంగళవారం
9 జనవరి
2024
పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్



# గడపగడపకూ.. సంక్షేమం

- జగనన్న పాలన ఒక అద్భుతం
- ఒంటరిగా పోటీ చేయలేని దుస్థితిలో ప్రతిపక్షాలు
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గడపగడపకూ సంక్షేమం అందించిన గొప్ప ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 21వ వార్డులో సోమవారం మనతో మన మిగతా 2లో...

కోడి పందాలు నిర్వహించినా.. పాల్గొన్నా..

# నేరమే..

- చట్ట ఉల్లంఘనకు పాల్పడితే క్రిమినల్ చర్యలు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



వివరాలు 2లో...



# సామాజిక న్యాయానికి పర్యాయపదం సీఎం జగన్

2లో

ఈసీఐ ఉన్నతస్థాయి బృందం

# విజయవాడ పర్యటన



ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 8, మేజర్ న్యూస్ : ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024, ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై 2

- 9న గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం
- ఎస్ఎస్ఆర్-2024, ఎన్నికల సన్నద్ధత ప్రణాళికపై కలెక్టర్లు, ఎస్పీల ప్రజెంటేషన్
- రాష్ట్ర ఉన్నతాధికారులతోనూ ఈసీఐ బృందం సమావేశం
- సదస్సు విజయవంతానికి పూర్తయిన ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

# విజయవంతం చేయాలి



- 9 నుంచి వికసిత భారత్ సంకల్పయాత్రనిపాల్గొనన్ను కేంద్ర పర్యాటక శాఖ మంత్రి
- జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఈనెల 9 నుండి 11వ తేదీ వరకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీపాద యశో నాయక్ పాల్గొంటున్న వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో డిఆర్వో పెద్దిరోజా, ఉయ్యూరు ఆర్డీఓ పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ డి రాజు, ముడా వీసీ రాజ్యలక్ష్మిలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం పరిశీలించేందుకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీపాద యశోనాయక్ ఈనెల 9వ తేదీన జిల్లాకు వస్తున్నారన్నారు. ఆరోజు మధ్యాహ్నం 2-30 గంటలకు గుడ్లవల్లేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అలాగే 10న ఉదయం కోడూరు మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)



## కోడి పందాలు నిర్వహించినా.. పాల్గొన్నా.. నేరమే..

### చట్ట ఉల్లంఘనకు పాల్పడితే క్రిమినల్ చర్యలు

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 8, మేజర్ న్యూస్ :** కోడి పందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని... ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో కోడి పందాలు జరక్కుండా తీసుకుంటున్న చర్యలపై సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సంబంధిత శాఖల అధికారులతో కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. కోడిపందాలు నిర్వహించడం-పాల్గొనటం చట్టరీత్యా నేరమంటూ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్-1974 సెక్షన్-10, జంతుహింస నివారణ చట్టం-1960 సెక్షన్ 34 ప్రకారం కోడి పందాలను నిషేధించడం జరిగిందన్నారు. ఈ చట్టాలను ఉల్లంఘిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కోడి పందాలను నివారించేందుకు గట్టి నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. చట్టంలోని అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో బృందా లుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పర్యటించి ఎక్కడా కోడి పందాలు జరక్కుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. కె.విద్యాసాగర్, ఏడీ డా. విక్రమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఈసీఐ ఉన్నతస్థాయి బృందం విజయవాడ పర్యటన



విజయవాడలో ఈ నెల 9, 10 తేదీల్లో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాలం జరగనున్నాయని.. వీటిని విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ, ఎన్నికల నిర్వహణ సన్నద్ధత కార్యకలాపాలపై జరగనున్న సమావేశాలకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించేందుకు ఏపీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) ముఖేష్ కుమార్ మీనాతో కలిసి జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సోమవారం విజయవాడ, నోవాటెల్ కాన్ఫరెన్స్ హాల్‌ను పరిశీలించారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్, ఎలక్షన్ కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్ గోయల్ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) ఉన్నతాధికారుల బృందం నేతృత్వంలో జరిగే సమావేశాలు సజావుగా సాగేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సమావేశ మందిరంలో సీటింగ్, అడ్రెసింగ్ సిస్టమ్, భద్రత తదితర ఏర్పాట్లను ప్రణాళికాయుతంగా చేపట్టినట్లు వెల్లడించారు. సమావేశాలకు హాజరుకానున్న ఉన్నతాధికారులకు రవాణా, బస, వసతి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జనవరి 9వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరగనుందని.. మధ్యాహ్నం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ఆయా జిల్లాలకు సంబంధించి ఎస్ఎస్ఆర్-2024 కార్యకలాపాలు, ఎన్నికల సన్నద్ధత ప్రణాళికపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. జనవరి 10వ తేదీన రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, స్టేట్ పోలీస్ నోడల్ ఆఫీసర్, సీఏపీఎఫ్ నోడల్ ఆఫీసర్ తదితరులతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో సమావేశం ఉంటుందన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డీజీపీ, వివిధ శాఖల కార్యదర్శులతో ఈసీఐ ఉన్నతాధికారులు సమావేశమవుతారన్నారు. ఈసీఐ బృందం రెండు రోజుల పర్యటనలో భాగంగా 10వ తేదీ సాయంత్రం 4.30 గంటల నుంచి 5.30 గంటల వరకు మీడియా సమావేశం ఉంటుందని కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ఈ సదస్సును విజయవంతం చేసేందుకు నోడల్ అధికారులు, సమన్వయ, సహాయ సమన్వయ అధికారులను నియమించినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితిసింగ్ తదితరులు ఉన్నారు.

# గడపగడపకూ సంక్షేమం



(మొదటిపేజీ తరువాయి)

రజినమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా చుట్టుగుంట సెంటర్ నుంచి కేవీపీ కాలనీ ప్రధాన రహదారిమీదుగా లాల్‌పురం రోడ్డు వరకు పాదయాత్ర నిర్వహించారు. భారీ బైక్ ర్యాలీ జరిగింది. బాణసంచా పేలుళ్లతో పండుగ వాతావరణం నెలకొంది. డీజే, తీన్‌మార్లతో వీధులన్నీ మార్మోగాయి. పార్టీ శ్రేణులు ఉత్సాహంగా తరలివచ్చారు. పూలవర్షంతో ముంచెత్తారు. దారిపొడవునా ప్రజలు మంత్రికి నీరాజనాలు పలికారు. మా మద్దతు జగనన్నకే అంటూ జనం నుంచి అపూర్వ స్పందన లభించింది. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ జగనన్న పాలన ఒక అద్భుతమని చెప్పారు. పేదల సంక్షేమం కోసం పరితపించే ప్రభుత్వం తమదని తెలిపారు. ఎవరికీ సాధ్యం కాని విధంగా, నభూతో నభవిష్యతి అనేలా సంక్షేమ విప్లవాన్ని సృష్టించిన ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. సచివాలయాలను తీసుకొచ్చి పరిపాలనను ప్రజల చెంతకే చేర్చామన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్నదాతకు ప్రభుత్వాన్ని మరింత చేరువచేశామన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ల ద్వారా ప్రభుత్వ వైద్యాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లామని చెప్పారు. ఈ రోజు ఇంటికే వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వ ఫలాలు డోర్ డెలివరీ చేస్తున్నామని తెలిపారు. ఇదంతా జగనన్న తీసుకొచ్చిన సరికొత్త సంస్కరణల వల్లనే సాధ్యమైందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల కోసం ఏళ్ల తరబడి నిరీక్షించే పనిలేకుండా వెనువెంటనే లబ్ధిదారులకు అందే పరిస్థితులు జగనన్న వల్లనే సాధ్యమయ్యాయని తెలిపారు.

**పేదల పెన్నిధిగా...**

మంత్రి విడదల రజిని మాట్లాడుతూ పేదల పెన్నిధిగా జగనన్నను రాష్ట్ర ప్రజలు కీర్తిస్తున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల గురించి ఆలోచించి, అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం వారికి అన్ని రకాల హక్కుల కల్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని తెలిపారు. వెనుకకు నెట్టివేయబడ్డ కులాలను ముందు తీసుకొచ్చామని చెప్పారు. ఇంగ్లీషు మీడియం చదువులు పేద వర్గాల పిల్లలకు అందిస్తున్న ప్రభుత్వం తమదని తెలిపారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామని చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం.. ఇకపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అడ్డాగా మారబోతోందని తెలిపారు. వెస్ట్ లో తమ గెలుపును ఆపే సత్తా ఎవరికీ లేదని పేర్కొన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఆదరణ, జగనన్న ప్రతి గడపకూ చేసిన మేలే తమ ఆత్మ విశ్వాసానికి కారణమని వివరించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని చిత్తుచిత్తుగా ఓడిస్తామని తెలిపారు.

**దేశంచూపు.. జగనన్న వైపు**

శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ జగనన్న చేస్తున్న పాలనను చూసి దేశం యావత్తు విస్తుపోతోందని తెలిపారు. విద్య, వైద్య రంగాల్లో జగనన్న తీసుకొచ్చిన సంస్కరణలు ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అంతా కలిసికట్టుగా పనిచేసి పార్టీ జెండాను రెపరెపలాడించాలని తెలిపారు. గుంటూరు నగర మేయర్ కావటి శివనాగమనోహర్ నాయుడు మాట్లాడుతూ గుంటూరు నగరాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. నగరంలోని రోడ్ల రూపురేఖలన్నీ మార్చేస్తున్నామన్నారు. దశాబ్దాలుగా అభివృద్ధి కి నోచుకోని ఎన్నో పనులను చేపట్టి పూర్తిచేస్తున్నామన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేట్ గురవయ్యతోపాటు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జిలు, మండలాల అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)



పామర్రు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 11వ తేదీన బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. జిల్లాలోని సంక్షేమ శాఖల అధికారులు, సంబంధిత ఇతర అధికారులు, ఆర్డీవోలు తహసీల్దార్లు, ఎంపీడీవోలతో జిల్లా పంచాయతీ అధికారి సమన్వయం చేసుకొని కేంద్ర మంత్రి పర్యటన కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రజల విజ్ఞప్తులను ఎంతో ఓపిగ్గా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ డ్వామా పీడీలు పి ఎస్ ఆర్ ప్రసాద్, సూర్యనారాయణ, డి.ఎస్.ఓ పార్వతి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి, డీఈఓ తహేరా సుల్తానా, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, డిపిఓ నాగేశ్వర నాయక్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, ఐ సి డి ఎస్ పి డి సువర్ణ, ఉద్యాన అధికారి జ్యోతి, జిల్లా పశు సంవర్ధక అధికారి శ్రీనివాసరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి పర్యాయపదం సీఎం జగన్

### బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్

### ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** సామాజిక న్యాయానికి సరైన నిర్వచనం తెలిపి, ఆ పదానికే సీఎం వైఎస్ జగన్ పర్యాయపదంగా మారారని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. చట్టసభల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించడం ద్వారా అప్పటి వరకు కేవలం నినాదానికే పరిమితమైన బీసీలకు రాజ్యాధికారాన్ని ఆచరణలో అప్పగించి చూపిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని కొనియాడారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు గూడూరు నాని ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బీసీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి ఆవిష్కరించారు. బృందావన్ గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే బీసీలకు రాజకీయ సాధికారత అందించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని తేల్చి చెప్పారు. దేశ చరిత్రలో ఇంత పెద్ద సంఖ్యలో బలహీనవర్గాలకు ప్రాధాన్యం ఇచ్చిన సందర్భాలు ఎప్పుడూ, ఎక్కడా లేవని స్పష్టం చేశారు. కింది స్థాయిలో ఉన్న గ్రామ పంచాయతీల వార్డు సభ్యుల నుంచి శాసన సభాపతి వరకూ, రాజ్యసభ సభ్యుల వరకూ ఎంతో మందికి రాజ్యాధికారం దక్కిందంటే అది బీసీల పక్షపాతి అయిన వైయస్ జగన్ పుణ్యమేనని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన కులాలకు వెన్నెముకగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఏలూరులో జరిపిన బీసీ గర్జన సందర్భంగా బీసీల అభ్యున్నతికి తీసుకున్న పలు కీలకమైన నిర్ణయాలను అధికారంలోకి వచ్చిన తర్వాత తూచ తప్పకుండా అమలు చేసిన ప్రభుత్వం ఇదేనని ఆయన వివరించారు. తన పాదయాత్ర ద్వారా బీసీల ఆర్థిక స్థితిగతులు, విద్యా ప్రమాణాలు, సాంఘిక పరిస్థితులను పూర్తిగా అధ్యయనం చేసిన జగన్ తాను ముఖ్యమంత్రి అయిన వెంటనే బీసీల జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని కితాబిచ్చారు. బీసీలంటే సమాజంలో బ్యాక్ వర్డ్ కులాలు కాదనీ... సమాజానికి బ్యాక్‌బోన్ వర్గాలు అని నిరూపించి, వారి అభ్యున్నతికి బంగారు బాటలు వేసిన వైయస్ జగన్‌కు బహుజనులంతా అండగా నిలవాలని, రానున్న ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యేలా ఆశీర్వదించాలని లేళ్ళ అప్పిరెడ్డి బీసీ లోకానికి పిలుపునిచ్చారు. గూడూరు నాని ముదిరాజ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్ నాయకత్వంలో బీసీలకు ఎప్పుడు అండగా ఉండే లేళ్ళ అప్పిరెడ్డి చేతుల మీదుగా ఈ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించుకోవడం శుభ పరిణామమని తెలిపారు. బీసీలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చే నేతల జాబితాలో అటు రాష్ట్రంలో వైయస్ జగన్ ఇటు గుంటూరులో లేళ్ళ అప్పిరెడ్డి మొట్టమొదటి వరుసలో నిలుస్తారని పేర్కొన్నారు. బీసీలకు మరింత మేలు జరిగేందుకు గాను రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలని బీసీలంతా ఏకగ్రీవంగా తీర్మానించుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, పార్టీ గుంటూరు క్లస్టర్ - 4 అధ్యక్షుడు నూనె ఉమామహేశ్వరరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు షేక్ రోషన్, అచ్చాల వెంకటరెడ్డి, గీతా మందిరం చైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, నవ్యాంధ్ర యమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, అన్నదాన సత్రం చైర్మన్ పోకల వసంత్, బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓర్సు శ్రీనివాసరావు, బీసీ నేతలు క్రాంతి, మల్లికార్జున్, బుజ్జి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజ సేవకుడిగా గర్వపడుతున్నా..



## హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్

**గన్నవరం, జనవరి 8, మేజర్ న్యూస్ :** సమాజ సేవకుడిగా ఎంతో గర్వపడుతున్నానని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్,స్పందన మానసిక వికాస కేంద్రం వ్యవస్థాపకులు,కృష్ణా జిల్లా దివ్యాంగుల హక్కుల పరిరక్షణ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ సంకాబత్తుల వెంకట్ అన్నారు. గన్నవరం మండలం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రంలో సోమవారం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ జన్మదినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ దివ్యాంగులకు, పేదలకు, వృద్ధులకు, వితంతువులకు, విద్యార్థులకు సేవలు చెయ్యడం అంటే పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని వెంకట్ తెలిపారు. స్పందన మానసిక వికాస కేంద్రంలో ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు అందించడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని, అందరూ సహకారంతో మరిన్ని సేవలను విస్తరిస్తానని వెంకట్ పేర్కొన్నారు. ఉన్నతమైన ఆశయంతో దివ్యాంగులకు అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తున్నామని, సమాజంలో ఎంతో మంది పెద్దలు ప్రేమాభిమానాలు, పొందానని ఎల్లప్పుడూ మీ అందరు ఆశీస్సులకు ఉండాలని వెంకట్ కోరారు. కరోనా క్లిష్టమైన పరిస్థితులలో వేలాదిమంది మా సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సేవాకార్యక్రమాలు చేసామని వెంకట్ గుర్తు చేసారు. అలాగే గన్నవరం మండలం బి.బి.గూడెం చిక్కవరపు నాగరాజు అనే అంధ దివ్యాంగుడు వారి సతీమణి నాగ ధరణి ఆధ్వర్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ పుట్టిన రోజు జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ స్పందన వెంకట్ అన్ని విధాలుగా ఆదుకొని నా జీవితానికి వెలుగులు నింపి అండగా నిలిశారని ఈ సందర్భంగా నాగరాజు తెలిపారు. నాలాంటి ఎంతోమంది దివ్యాంగులకు అండగా నిలుస్తున్న వెంకట్ కు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో చేస్తున్న సేవాకార్యక్రమాలకు సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరున వెంకట్ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్పందన బాలలకు మంచి విందు స్వీట్లు పండ్లు, పేదలకు బట్టలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్పందన ప్రిన్సిపాల్ సంకాబత్తుల రజిత వెంకట్, గన్నవరం శ్రీ ప్రజ్ఞ పాఠశాల ఎ.ఓ రామచంద్ర రావు,పి.డి.రాజు బావిశెట్టి ప్రదీప్,పూజిత,జయంతి బొకినాల విజయరత్న చారి,పావని సిబ్బంది పాల్గొన్నారు.



## మర్యాదపూర్వక కలయిక

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకుంటామని జనసేన నాయకులు మాదివాడ వెంకట కృష్ణ (క్రిస్టియన్) అన్నారు.సోమవారం జనసేన నాయకులతో కలిసి మాజీ సభాపతి మండలి బుద్ధప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు అవనిగడ్డ నియోజకవర్గం,వేకనూరు గ్రామానికి చెందిన మాదివాడ వెంకటకృష్ణ (క్రిస్టియన్ ) నాలుగు రోజుల క్రితం మంగళగిరి పార్టీ ఆఫీసులో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా మండలిని కలిసిన మాదివాడ నియోజకవర్గం సమస్యల గురించి చర్చించారు.రాబోయే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకుందామని, అవనిగడ్డ నియోజకవర్గంలో పేద ప్రజలకు అండగా ఉండేలా కార్యాచరణ రూపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అవనిగడ్డ మండల అధ్యక్షులు గుడివాడ శేషుబాబు,టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు..

## అట్టహాసంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లా మచిలీపట్నం స్టార్ విద్యాసంస్థల వారిచే ఉదయం 8.30 గంటలకు సన్ స్టార్ స్కూల్ ముందు ఉన్న ప్రాంగణంలో స్టార్ విద్యాసంస్థల విద్యార్థినీలకు ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల కార్యక్రమం కనీవిని ఎరగని రీతిలో అట్టహాసంగా జరిగింది. ఈ ముగ్గుల పోటీలో 70 జట్లు మొత్తం 140 విద్యార్థినీలు పాల్గొన్నారు. అనేక రంగులను ఉపయోగించి రకరకాల అందమైన రంగవల్లులు తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమానికి జడ్జిలుగా వైయస్సార్ ఇన్చార్జి నాయకుడు పేర్ని కిష్టమూర్తి (కిట్టు) నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ,డిప్యూటీ మేయర్ లు శీలం భారతీదేవి,మాడపాటి విజయలక్ష్మి కార్పొరేటర్లు థామస్, కవిత,రాసంశెట్టి వాణిశ్రీ లు వ్యవహరించారు. మొదటి బహుమతిగా మేఘన, జాగృతిలకు రూ.5000లు నగదును అందజేశారు. రెండవ బహుమతిగా రూ.3000లు నగదును పద్మ పూజిత, దివ్యలకు అందజేశారు. మూడవ బహుమతి రూ.1000/- నగదును ఆర్ హను శ్రీ, ఆర్ భార్గవిలకు అందజేశారు. ఈ సందర్భంగా స్టార్ డైరెక్టర్ లు శ్రీరామ్, బొమ్మిడి అయ్యప్ప స్వామి, స్టార్ విద్యాసంస్థల ఉపాధ్యాయ బృందం అందరూ కలిసి పట్టణ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రంగవల్లుల పోటీలో గెలుపొందిన వారికి నగదు పురస్కారాలు పేర్ని కిష్టమూర్తి (కిట్టు)అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చంద్రబాబు బహిరంగ సభకు అంకెం సురేష్ ఆధ్వర్యంలో 200 పైగా బైకులతో భారీ ర్యాలీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు గ్రామానికి చెందిన రైతు విభాగం మైలవరం నియోజకవర్గం ప్రధానకార్యదర్శి అంకెం సురేష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపుమేరకు తిరువూరు లో జరిగిన చంద్రబాబు బహిరంగ సభకు 200కు పైగా బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. జనసేన టిడిపి జెండాలతో చంద్రబాబు జిందాబాద్ దేవినేని ఉమా నాయకత్వం వర్ధిల్లాలంటూ దిక్కులు మారు మ్రోగేలా నినాదాలు చేస్తూ జి.కొండూరు నుండి తిరువూరు వరకు ఈ భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరరావు(బుల్లి), బెజవాడ గణపతి తెలుగుదేశం పార్టీకి చెందిన వివిధ విభాగాల నాయకులు భారీ ఎత్తున పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేశారు.

## మెట్రో కిరాణా ఉత్సవ్ ప్రచారం ప్రారంభం

**విజయవాడ , మేజర్‌న్యూస్ :** మెట్రో క్యాష్ అండ్ క్యారీ భారతదేశంలోని తన 'మెట్రో హోల్‌సేల్' స్టోర్లలో వ్యాపారులు, కిరణాల కోసం 'మెట్రో కిరాణా ఉత్సవ్'ని ప్రారంభించింది. ఈ నెల 4 నుండి జనవరి 10 వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రాంతాలలో వారపు ప్రచారం అధికారికంగా ప్రారంభమైంది. మహా మునాఫే కే సాత్ దిన్ అనే ట్యాగ్ లైన్ తో జరిగే ఈ కిరాణా ఉత్సవ్ ప్రచారాన్ని వ్యాపారులు, చిన్న చిల్లర వ్యాపారులు, కిరాణా కస్టమర్లు అన్ని వర్గాలకు చెందిన ప్రముఖ ఎఫ్ఎంసిజి బ్రాండ్ల నుండి ఆకర్షణీయమైన పథకాలు, ఆఫర్లను పొందేందుకు వీలుగా, సరసమైన ధరలలో హోల్‌సేల్లో ఒకే చోట పొందేలా రూపొందించబడింది.

## హామీల అమలతో జగనన్నకు మంచి పేరు

### ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు



**నందిగామ, జనవరి 8, మేజర్ న్యూస్ :** మండలంలోని "లింగాలపాడు" గ్రామంలో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా పథకాలు అందుతున్నాయని.. ప్రభుత్వం నియమించిన వాలంటీర్లే ప్రతి ఇంటికి వెళ్లి అర్హులను గుర్తించి పథకాలకు ఎంపిక చేస్తున్నారని.. జగనన్న నేరుగా బటన్ నొక్కి మహిళల బ్యాంకు ఖాతాల్లోనే సంక్షేమ పథకాల డబ్బులు జమ చేస్తున్నారని చెప్పారు. కానీ తెలుగుదేశం పార్టీ పాలనలో సంక్షేమ పథకాలు కావాలంటే.. టిడిపి నాయకుల ఇళ్ల చుట్టూ చెప్పులు అరిగేలా, నెలల పాటు తిప్పుకొని, వారి ఇళ్ల ముందు, కార్యాలయాల దగ్గర పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. జన్మభూమి కమిటీల లంచాలు, దోపిడీల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని.. ఏదైనా పథకానికి అర్హత పొందాలంటే ముందుగా జన్మభూమి కమిటీల సభ్యులైన తెలుగుదేశం పార్టీ వారికి లంచాలు ఇవ్వనిదే పని చేసేవారు కాదని.. ఆ విధానానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ స్వస్తిపలికి.. వాలంటీర్లను నియమించారన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఏదైతే మాట ఇచ్చారో.. ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి సాహసోపేత నిర్ణయాలతో పాలన సాగిస్తున్నారని.. జగనన్న పాలనకు, హామీల అమలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని.. మంచి ముఖ్యమంత్రిగా పేరు సంపాదించారని కొనియాడారు. ఏ ప్రభుత్వ పరిపాలన బాగుందో ప్రజలు ఆలోచించుకోవాలని.. మంచి చేసే వారికే మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**పెడన,మేజర్ న్యూస్ :** గత 8 సంవత్సరాలుగా నిత్యం ప్రజల్లో ఉంటూ 1300 పైగా సేవా కార్యక్రమాలు పూర్తి చేసుకుని పేదల పక్షపాతిగా పిలవబడే సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ప్రజా సేవకులు గాజుల సాంబయ్య నాయుడు సహకారంతో ఈ నెల 11,12,13 తేదీలలో సంక్రాంతి సంబరాలు కృష్ణా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ఆ ఫౌండేషన్ అధ్యక్షులు ఉస్మాన్ భాష తెలిపారు. ఈ మేరకు తమ కార్యాలయంలో ఫౌండేషన్ సభ్యులతో కలిసి పాంప్లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాష మాట్లాడుతూ జనవరి 11 తేది పెడన దేవాంగ కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పాటల పోటీలు, 12 వ తేదీ దేవాంగ కళ్యాణమండపంలో డ్యాన్స్ పోటీలు,13 వ తేదీ పెడన వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ముగ్గులు, మెహంది, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం 2 గంటలకు మార్కెట్ యార్డ్‌లో విజేతలకు, ఆయా పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులు ప్రధానోత్సవం ఉంటుందన్నారు. కావున కృష్ణాజిల్లా ప్రజానీకం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 9248807494, 8688235377, 8977477228 నెంబర్ లకు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాషా విద్య విభాగం చైర్మన్ మట్టా రాధ కృష్ణమూర్తి, కార్యదర్శి అలుగురి అజయ్, తాత సాయిరాం, మహిళ విభాగం అధ్యక్ష కార్యదర్శులు కోన వెంకటేశ్వరమ్మ, నూర్జహాన్, మీడియా విభాగం కాగిత సాంబశివరావు, బట్ట దుర్గ శంకర్, సుమంత్, విగ్నేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## దివిసీమ ప్రాంత ప్రయాణికులకు శుభవార్త



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ, పరిసర ప్రాంత ప్రజానికులకు ఏపిఎస్ఆర్‌టిసి వారు శుభవార్త అందిస్తున్నట్లు ఆర్‌టిసి డిపో మేనేజర్ వివరించారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాదు నుండి అవనిగడ్డ వైపుకు వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం ఏపిఎస్ఆర్‌టిడి అవనిగడ్డ డిపో హైదరాబాద్ నుండి ప్రత్యేక బస్సు సర్వీసులను ఈ నెల 10 వ తేది నుండి 13 వ తేది వరకు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బస్సులను మాములు చార్జీలతోనే నడపడం జరుగుతుందని ఎటువంటి అదనపు చార్జీలు ఉండవన్నారు. ఈ ప్రత్యేక బస్సులన్నింటికి అడ్వాన్సు రిజర్వేషన్ సదుపాయం ఉందని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సంక్రాంతి పండుగకు సొంత గ్రామాలకు వచ్చి సంతోషంగా గడిపి తిరుగు ప్రయాణం కూడా 15 వ తేది నుండి 19 వ తేది వరకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**నందిగామ, డిసెంబర్ 8, మేజర్ న్యూస్:** పట్టణంలోని రైతు పేటలో కల శ్రీ చైతన్య పాఠశాలలో ఉత్సాహభరితంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఒక పల్లెటూరి వాతావరణం ముట్టిపడేలా గుడిసెలు నిర్మించి వివిధ రంగవల్లికలతో అలంకరించుట జరిగినది రైతు తను పండించినటువంటి మొట్టమొదటి పంటకు ఇచ్చే తొలి సంతోషకానుక ఈ సంక్రాంతి అని ప్రిన్సిపల్ గుత్తా ప్రదీప్ తెలియపరిచారు సంక్రాంతి సంబరాలలో భాగంగా పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు గాలిపటాల తయారీ వాలు జడ పోటీలు అదేవిధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని ప్రిన్సిపల్ తెలిపారు. వందలాది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ తర సిబ్బంది ఏజీఎం మురళీకృష్ణ ఆర్ఐ వినోద్ ఈ కార్యక్రమంలో పాల్గొని వివిధ విభాగాలలో బహుమతులు పొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు రైతు యొక్క గొప్పతనాన్ని పండగ యొక్క ప్రాముఖ్యతను భారత దేశ సాంస్కృతిక మేలవింపును తెలియజేస్తాయి అని యజయం మురళీకృష్ణ తెలియజేశారు.

## విజ్ఞాన్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**జగ్గయ్యపేట జనవరి 8 మేజర్ న్యూస్ :** విజ్ఞాన్ విద్యా సంస్థలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు కన్నుల పండుగగా, పల్లెటూరి వాతావరణం కళ్ళ ముందు ఆవిష్కారమైనట్లుగా, తెలుగుతనం ఉట్టిపడేలా జరిగాయి. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి, కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు చిన్నారులను భోగి పళ్లతో ఆశీర్వదించటం జరిగింది. ఈ సందర్భంగా ఆమె సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూ సంవత్సరానికి పన్నెండు సంక్రాంతులు ఉంటాయని, సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే మకర సంక్రాంతిని మనం సంక్రాంతి పర్వదినంగా జరుపుకుంటున్నామని తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బొమ్మలకొలువు, చిన్నారులకు భోగి పళ్ళ ఆశీర్వాదం, గొబ్బెమ్మలు, గాలిపటాలు, కన్నులపండుగగా ఉన్నాయని తెలిపారు. తెలుగు పండుగల సాంప్రదాయాలు ఈ తరం పిల్లలకు కళ్ళకు కట్టినట్లు, హరిదాసు, బుడబుక్కల, పల్లె పడుచుల వేష ధారణలతో, రంగు రంగుల రంగవల్లులతో, గొబ్బెమ్మలతో, బొమ్మల కొలువులతో, గాలిపటాలతో, ఆటపాటలతో ఆడి పూర్తి పండుగ వాతావరణం నెలకొల్పారని, ఇందుకు కృషి చేసిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేసారు. ప్రైవేట్ విద్యా సంస్థ అయినప్పటికీ కేవలం చదువులకే పరిమితం కాకుండా పిల్లలకు మత సామరస్యం తెలుపుతూ అన్నిమతాల పండుగల విశి ష్టతలను విద్యార్థులకు తలియజేప్పాలని ఉద్దేశంతో ఇలాంటి వేడుకలను జరుపుతున్నామని, తల్లిదండ్రులు కూడా ఎంతో ఉత్సాహంతో, ఎంతో ఖర్చు పెట్టి తమ పిల్లలను రకరకాల వేషధారణలు వేయించటం అభినందించదగ్గ విషయమని, ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లి దండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో ఉపాధాయులు శ్రీనివాస రెడ్డి, మహమూద్ బాష, విజయ్, నజీర్, దాసు, రాము, లాలీ, కిరణ్, పద్మజన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 427వ ఉరుసు మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఈ నెల 21, 22 తేదీల్లో హజరత్ షా బుఖారి బాబా దర్గా 427వ ఉరుసు మహోత్సవం నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రికను శ్రీ సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్‌ని సోమవారం ఐతవరం గ్రామంలో ప్రత్యేకంగా కలసి అందజేశారు. అనంతరం హజరత్ షాబుఖారి బాబా దర్గా క్యాలెండర్ను ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ చే ఆవిష్కరించారు. వైసీపీ నాయకులు హబీబుల్లా, లాయర్ రెహమాన్, షేక్ జాని తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం సంక్రాంతి

### హిందూ పండుగల్లో అత్యంత ప్రాముఖ్యం : ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన భోగి, సంక్రాంతి, కనుమ పండుగ సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ సంక్రాంతి భారతదేశంలోని హిందూ పండుగల్లో అత్యంత ప్రాముఖ్యత కలిగింది. ఉత్తరాయణ పుణ్యకాలంగా పరిగణించిన సనాతన హైందవ సంస్కృతిల ప్రకృతి పరిశీలన కనిపిస్తాయి. శాస్త్రోక్త సత్కర్మలకు పుణ్యకాలంగా దేశమంతట తెలుగు వారు సంక్రాంతి అని, తమిళులు పొంగల్ పేరుతో పిలుస్తూ ఆచరించే పద్ధతుల్లో వైవిధ్యం కనిపిస్తుంది. పాతకు స్వస్తి చెప్పి, నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగిమంటలో పనికి రాని వస్తువులను వేసి, పీడలను అరిష్టాలను తొలగించుకుంటారు. రంగవల్లుల శోభ, గొబ్బెమ్మలు, కళానైపుణ్యం, దానం, పితృతర్పణం, దేవతార్చనలు సంక్రాంతి ముఖ్య విధులుగా శాస్త్రాలు నిర్దేశించాయి. దేవతలు, తల్లిదండ్రులు సాటి మనుషులు ప్రకృతి పట్ల కృతజ్ఞతలు, ప్రేమను ప్రకటించే పండుగల్లో సంక్రాంతి, పాడిపంటలు, ఇంటికి వచ్చిన సందర్భంగా కనుమ పండుగ, పండుగ సమయంలో పిల్లలు గాలిపటాలు ఎగురవేయడం మొదలైన పండుగ ప్రాసశ్యాన్ని వివరించారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి, రంగవల్లులు, గొబ్బిళ్ళు, గొచ్చిళ్ళనృత్య ప్రదర్శనలు, తల్లిదండ్రుల ఆద్వర్యంలో ప్రధానోపాధ్యాయులు చిన్న పిల్లలకు భోగిపళ్ళు పోశారు. భోగిమంటలు, సంక్రాంతి పొంగళ్ళు, బొమ్మల కొలువులు, గాలిపటాలు ఎగురవేయుట మొదలైన కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని వారిలోని కళానైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ వేడుకల్లో ఏ.జి.యం.యం మురళి కృష్ణ, ఆర్.ఐ.జె రాజేష్ బాబు, అకడమిక్ డిన్ ఆర్ రవి, ఇన్చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు మొదలైనవారు పాల్గొని విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు








**చందర్లపాడు, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ చింతలపాడు హైస్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్ని విద్యార్థులు హరిదాసు వేషాల్లో, గంగిరెద్దులు వేషాలు సంక్రాంతి లక్ష్మి వేషధారణలో పాఠశాలలో ముందుగానే సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలకు ముగ్గులు పోటీలు, గాలిపటాల పోటీలు కూడా నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతలపాడు గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెల్లంకొండ సాంబశివరావు, మురళీకృష్ణ, ఏ.వెంకయ్య, పి రఘు, బాలాజీ, జానీ, మహిళా ఉపాధ్యాయులు రాజేశ్వరి శ్రీలక్ష్మి ఏసమ్మ హేమ పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండగ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని బందరు డివిజన్ డివైఈవో యు.వి. సుబ్బారావు అన్నారు. సోమవారం వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక మున్సిపల్ ప్రధాన పార్క్‌లో గల బాలికోన్నత పాఠశాలలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు పాఠశాల విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలో పాల్గొనడం ముదావహం అన్నారు. వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు సంక్రాంతి పండుగ వైభవాన్ని తెలియజేసే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. భావితరాలకు తెలుగువారి ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను తెలియజేసే సత్సంకల్పంతో వెలుగు ఫౌండేషన్ ఈ కార్యక్రమం చేపట్టడం, ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ఏ డి సి బ్యాంక్ డీజీఎం వి నిరంజని మాట్లాడుతూ బాలికల్లోని ప్రతిభను గుర్తించడానికి రంగవల్లుల పోటీలు నిర్వహించడం వారికి బహుమతులు అందించడం వల్ల వారిలో నూతన ఉత్సాహం తొంగి చూస్తుందని అన్నారు. బాలికలు వేసిన వివిధ రకాల ముగ్గులను పరిశీలించి, వారిని అభినందించారు. ఈ ముగ్గుల పోటీల్లో 9వ తరగతి చదువుతున్న వి సుష్మ ప్రథమ బహుమతిని పి యామిని ద్వితీయ బహుమతిని, డి అమృత సిహెచ్ అశ్వినీలు ప్రథమ ద్వితీయ బహుమతులు పొందారు. ఏడవ తరగతి చదువుతున్న వి.మోక్ష, వి హేమశ్రీ ప్రథమ ద్వితీయ బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో బందరు ఎంఈఓ దుర్గాప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రామకృష్ణ, పాత్రికేయులు వక్కలంక రామకృష్ణ, వేణు, ఫౌండేషన్ సభ్యులు ఎండి ముంతాజ్ బేగం,పి. హరి రామకృష్ణ, అరేపల్లి రవీంద్ర, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# ఈ నెల 13 వరకూ పాలిటెక్నిక్ లెక్చరర్లకు శిక్షణ - నాగరాణి

మంగళగిరి మేజర్ న్యూస్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల అభివృద్దే లక్ష్యంగా వివిధ సంస్కరణలు చేపట్టినట్లు రాష్ట్ర సాంకేతిక విద్య శాఖ కమిషనర్ సి నాగరాణి పేర్కొన్నారు. రాష్ట్రం లోని అన్ని పాలిటెక్నిక్ కళాశాలల్లోనూ వివిధ రకాల మౌలిక సదుపాయాలను మెరుగు పర్చడమే కాకుండా లెక్చరర్లకు సాంకేతిక పరమైన అంశాల్లో సమగ్ర శిక్షణ అందిస్తున్నామన్నారు. ఏపీ ఎస్ఆ ర్ఎం అయూనివర్సిటీలో సోమవారం ఉద యం పాలిటెక్నిక్ లెక్చరర్ల శిక్షణా తరగతులను కమిషనర్ నాగరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో లెక్చరర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల్లో చదివే విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న మేధా శక్తిని వెలికి తీయాల్సిన బాధ్యత లెక్చరర్లదే అన్నారు. అంకిత భావంతో విధులను నిర్వర్తించి ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. ఈ ఆరు రోజుల శిక్షణా తరగతులు బోధనా పటిమను మరింత మెరుగు పర్చేందుకు దోహదపడతాయన్నారు. క్రమశిక్షణతో శిక్షణకు హాజరు కావాలని కోరుతూ, తరగతుల



నిర్వహణకు అవసరమైన వసతి సదుపాయాలను ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజ మాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా మాట్లాడుతూ, టీచర్లు, విద్యార్థుల నడుమ సరైన అవగాహన ఉండాలనీ, సాంకేతిక పరమైన అన్ని విషయాల్లోనూ పాలిటెక్నిక్ లెక్చరర్లు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెంచాలనీ, వారిలో ఉన్న శక్తి సామర్థ్యా లకు పదును పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. శిక్షణ పరంగా అవసరమైన సహకారాన్ని అందిం చేందుకు ఎస్ఆర్ఎం వర్సిటీ సిద్ధంగా ఉందన్నారు. చెన్నైకి చెందిన ఎన్ఐటీటీటీఆర్ ప్రొఫెసర్ డాక్టర్ నాగేంద్రరావు కూడా ప్రసంగించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కళాశాలల నుంచి 128 మంది లెక్చరర్లు శిక్షణ హాజరయ్యారనీ, ఈ నెల 13 వరకూ ఈ శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా ప్రతి రోజూ గంట పాటు యోగా తరగతులు ఏర్పాటు చేశామని డీడీ నాగేశ్వరరావు పేర్కొన్నారు. అనంతరం కమిషనర్ నాగరాణి టెక్నికల్ ఎడ్యుకేషన్కు సంబంధించిన సావనీర్ ను వైస్ ఛాన్సలర్ మనోజ్కుమార్, నాగేం ద్రలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సంచాలకులు వీ పద్మారావు, డీడీ ఎంఏవీ రామకృష్ణ, ఎస్ఆర్ఎం ప్రొఫెసర్ డాక్టర్ బాలగురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి నగరంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మున్సిపల్ కార్మికులు నిర్వాదిక సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈ సమ్మెలో భాగంగా సోమవారం ఆరవ రోజు చేరుకోవటంతో వినూత్న నిరసనగా ఉరితాళ్లతో నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండికోట దుర్గారావు, మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరి ంచాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తం గా ఈ ఆందోళనను మున్సిపల్ కార్మికుల సంఘాల జేఏసీతో ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వా న్ని హెచ్చరించారు. కార్మిక సంఘాలను చర్చలకు పిలిచి ఎటువంటి పురోగతి లేకుండా ప్రభుత్వం అవలంబించిన విధానమే విఫలం కావడానికి కారణమని అన్నారు. సమ్మెతో ఇళ్ల నుంచి చెత్త సేకరణ వీధులు కాలువలో శుభ్రం చేసే పనులు నిలిచిపోయాయని నగరాలు పట్టణాలు వీధుల్లో చెత్త పేరుకుపోయిన దుర్గంధం వెదజల్లుతుందని ప్రభుత్వం గుండె వైఖరి కారణంగానే మున్సిపల్ కార్మికులు చర్చలు విఫలమయ్యాయని అన్నవరపు ప్రభాకర్, గండికోట దుర్గారావు మండిపడ్డారు. ప్రభుత్వం కాలయాపన చేస్తూ సమ్మె విరమించండి అని మాత్రమే చెప్తున్నారు తప్ప అడిగిన న్యాయమైన సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. అలాగే కొన్నిచోట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోలీసుల్ని అడ్డుపెట్టుకొని సమ్మె చేస్తున్న 26మంది మున్సిపల్ కార్మికులను అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఇకనైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను ఉధృతం చేసి అన్ని కార్యాలయాలను ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరవధిక సమ్మెలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వర రావు, బాపనపల్లి వెంకటేశ్వరరావు చెల్లుబోయిన నరసయ్య రెడ్డి రాంబాబు కుక్కమళ్ళ ఏసోబు, మద్రి కుమారస్వామి, కాజా శివశంకర్, ఎడ్ల సురేష్, ఉయ్యాల నాగేశ్వరరావు, గంధం ఆదియ్య, కటారి దుర్గా భవాని, మిరియాల బుజ్జి, బట్టు సుభాషిని, తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించిన పారేపల్లి మహేష్

మంగళగిరి, మేజర్ న్యూస్: పాత మంగళగిరి రత్నాల చెరువు కు చెందిన గోలి రవి అనే స్వర్ణకారుడు అనారోగ్య కారణం వల్ల రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యి గత నెల రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందారు . మగ దిక్కు లేక కనీసం కుటుంబం కూడా గడిచే అవకాశం లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ స్వాతి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు



అందచేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆలా శివాజీ యాదవ్, పట్టణ అధ్యక్షుడు మంద్రు సత్యనారాయణ, నియో జకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ కాట్రు ధనుంజయ్, దుగ్గిరాల మండల అధ్యక్షురాలు మాధు నాగ దుర్గ, మాదు వెంకటేశ్వ రరావు, మంగళగిరి పట్టణ మహిళా అధ్యక్షురాలు జి జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# లాలుపురంలో ట్యాంక్ నిర్మాణం



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు మండలం లాలుపురం గ్రామంలో కొత్తగా ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరైనా యి. గ్రామం ఏర్పడిననాటి నుంచి ఒకే ఒక్క ఓవర్ హెడ్ ట్యాంక్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. గ్రామ జనాభా పెరగ టంతో ప్రస్తుతం 13 లైన్లు గా విభజించి నీటిని అందిస్తున్నారు. దీనివల్ల ఎక్కువ సమయం కేటాయి ంచాల్సి వస్తుంది. విషయం గుర్తించిన జి డి సి సి బ్యాంక్ చైర్మన్ లాలుపురం రాము మరొక ఓవర్ హెడ్ ట్యాంక్ అవసరమని భావించారు. ట్యాంక్ నిర్మాణం కోసం నిధులు మంజూరుకు తన వంతు కృషి చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.43.30 లక్షలు మంజూరైనాయి. ఆ నిధులతో 60 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్, సంప్, మోటర్, పైప్ లైన్ ఏర్పాటు చేయనున్నారు. ట్యాంక్ నిర్మాణానికి చెరువు కట్ట పై ప్రస్తుతం ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ ప్రక్క స్థలాన్ని పరిశీలించారు. అక్కడ ట్యాంక్ నిర్మించడం వల్ల పాటి మీద, వెల్లివెల్లివారిపాలెం ప్రాంతాలకు ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు ఆలోచన చేశారు. ఎంపీడీవో ఆదినారాయణరావు, ఈ వో పి ఆర్ డి శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏ ఈ వెంకటేశ్వరరావు స్థలం పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లాలాపేట మేదర బజార్లో అగ్నిప్రమాదం



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మేదర బజార్లో ఆదివారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. రోడ్డు సైడు అల్లిన బుట్టలు విక్రయించే దుకాణాలలో మంటలు చెలరేగాయి. రాత్రి 11:45 నిమిషాలకు మంటలు వ్యాపించినట్లుగా స్థానికులు వెల్లడించారు. ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పటానికి ప్రయత్నించే లోపే రెండో దుకాణాలు పూర్తిగా దగ్ధమైనాయి. పూర్తిగా దుకాణాలు కాలిపోవడంతో తాము జీవనాధారం కోల్పోయామని చందమాని, కుమారి అనే దుకాణాలు నిర్వహించే మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లాలాపేట పోలీసులు కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైయస్సార్ బీమా చెక్కుల అందజేత



తుళ్లూరు మేజర్ న్యూస్: పేదల కన్నీటిని తుడిచేందుకు వారిని ఆపదలో నుంచి ఆదుకునేందుకు వైయస్సార్ పార్టీ ప్రవేశపెట్టిన వైయస్సార్ భీమా ఒక మహోత్తరమైన పథకమని పుల్లారు మండల వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర వెంకట శివారెడ్డి పేర్కొన్నారు ఈ మేరకు సోమవారం రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామం లోని ఒక నిరుపేద కుటుంబానికి వైయస్సార్ బీమా చెక్కును అందజేశారు వడ్డమాను గ్రామానికి చెందిన మేకల ప్రవీణ్ గుండెపోటుతో మరణించాడు దాంతో చలించిన వైయస్సార్ నాయకులు తక్షణమే కుటుంబానికి న్యాయం చేసేందుకు ఉన్నతాధికారులను సీఎం రిలీఫ్ ఫండ్ కు అందజేశారు తక్షణమే వారికి న్యాయం చేసి చెక్కును అందజేసినట్లు శివారెడ్డి తెలిపారు ఆర్థికంగా మానసికంగా ఆందోళన చెందకుండా కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు వైయస్సార్ బీమా పథకాన్ని ప్రవేశపెట్టి తక్షణమే పేదలకు కన్నీళ్లు తుడిచేందుకు ఈ పథకం ఎంతో దోహదపడుతుందని అన్నారు అది కొద్ది రోజుల్లోనే ఈ చెక్కును అందేందుకు కృషిచేసిన తాడికొండ నియోజకవర్గ ఇన్చార్జి మేకల సుచరితకి ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల గ్రామ సచివాలయ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పొన్నూరు లయన్స్ క్లబ్ సిటిజన్స్ క్లబ్బు అధ్యక్షుడిగా లయన్ గూడవల్లి గంగాధర్ రావు

పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు లయన్స్ క్లబ్ సిటిజ న్స్ క్లబ్బునూతన కార్యవర్గ ప్రమాణస్వీ కార మహోత్సవం ఆదివారం స్థానిక పొన్నూరు లయన్స్ క్లబ్ నందు గవర్నర్ మేకం కృపానందం



సమక్షంలో నిర్వహించ జరిగింది. క్లబ్ నూతన అధ్య క్షునిగా గూడవల్లి గంగాధరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గంలో కార్యదర్శిగా అద్దేపల్లి రవీంద్ర కుమార్, కోశాధికారిగా తాడికొండ వరప్రసాద్, ఉపఅధ్యక్షులుగా షేక్ మస్తాన్, పి శ్రీకాంత్ క్లబ్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. నూతన వర్గ కార్యవర్గ నికి ప్రముఖులు శుభాకాంక్షలు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ కి నోట్ బుక్స్ లు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ జరిగినది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన గంగాధర్ రావు మాట్లాడుతూ క్లబ్ సేవలు అందించడంలో శక్తివంచన లేకుండా పని చేస్తానన్నారు. తనపై ఉంచిన బాధ్యతను త్రికరణ శుద్ధితో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోట శ్రీనివాసరావు విజయ కుమార్ రెడ్డి బాలస్వామి లయన్స్ క్లబ్ ప్రెసి డెంట్ వల్లంశెట్టి శ్రీధర్ కే దుర్గారాణి యానాది రావు పాల్గొన్నారు.

# గడువుగా స్పందన అర్జీలు పరిష్కరించాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : స్పందనలో ప్రజల నుండి అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కారం చేయాలని, అర్జీలు రీ ఓపెన్ అయితే విభాగాదిపతే నేరుగా పరిశీలించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో స్పందన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత గత వారం స్పందనలో అందిన ఆర్జీల పరిష్కారంపై సమీక్షించి, కొన్ని విభాగాల అధికారులు ఫిర్యాదు పరిష్కారం కాకుండానే క్లోజ్ చేస్తున్నారని, ప్రజలు తిరిగి మరలా ఫిర్యాదు రీ ఓపెన్ చేస్తున్నారని, సదరు ఆర్జీలను విభాగాదిపతే నేరుగా పరిశీలించి పరిష్కరించాలని, సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే చర్యలకు సిఫార్స్ చేయాలని ఆదేశించారు. అనంతరం కమిషనర్ స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి జగనన్నకు చెబుదాం, స్పందనకు అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఫిర్యాదులకు ఇచ్చే ఎండార్స్మెంట్ ను ఆయా విభాగాధిపతులు పరిశీలించాలని, విభాగాల వారిగా జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారంకై ప్రత్యేక సిబ్బందిని కేటాయించుకోవాలని తెలిపారు. ఫిర్యా దుల పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. సమస్య పరిష్కారంకు ముందు, తర్వాత ఫోటోలు జత చేయాలన్నారు. సచివాలయ కార్యదర్శులు విభాగాల వారిగా తమ సచివాలయం పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండాలన్నారు. స్పందన ఆర్జీల అప్ డేట్స్ ని ప్రత్యేకంగా విభాగాధిపతులతో ఏర్పాటు చేసిన గ్రూప్ లో పోస్ట్ చేసి, పరిష్కారాల పై సమీక్షా చేయాలని అదనపు కమిషనర్ ని ఆదేశించారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు జరిగే స్పందనలో కార్యదర్శులు అందరూ వార్డ్ సచివాలయాల్లో అందుబాటులో ఉండాలన్నారు. సోమవారం నిర్వహించిన స్పందనలో 41 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 12, ఇంజినీరింగ్ విభాగం 10, రెవెన్యూ విభాగం 7, ప్రజారోగ్య విభాగం 6, ఉపా సెల్ విభాగం 4, అకౌంట్స్ విభాగం 2 ఫిర్యాదులు అందాయని, ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, ఎస్ఈ (ఎఫ్ఎసి) సుందర్రామిరెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఉపా సెల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, డి.సి.పి.లు, ఏసిపిలు, ఈఈలు, యస్.యస్ లు,ఆర్ఓ లు, సూపరిండెంట్లు పాల్గొన్నారు.

# నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్

మంగళగిరి మేజర్ న్యూస్: ఈనెల 23న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో మంగళవారం నుంచి ప్రారంభం కానున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.ఎస్ రాజు హాజరవ్వుతున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య సోమవారం తెలిపారు. ఈ టోర్నమెంట్లో 100 క్రికెట్ జట్లు పాల్గొంటున్నట్లు చెప్పారు. లీగ్-2 టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ. 2 లక్షలను నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి మరియు మాలపాటి పుల్లయ్య చౌదరి, ద్వితీయ బహుమతి రూ. లక్షను సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య, తృతీయ బహుమతి రూ. 50 వేలను యర్రబాలెం టీడీపీ గ్రామ కమిటీ ఆర్థిక సహకారంతో అందిస్తామన్నారు. ప్రతి మ్యాచ్కు మ్యాన్ఆఫ్ది మ్యాచ్ రూ 2 వేలను, మ్యాన్ఆఫ్ది సిరీస్ రూ 10 వేలు, బెస్ట్ బ్యాట్స్మెన్కు రూ. 5 వేలు, బెస్ట్ బౌలర్కు రూ. 5 వేలను రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ అందిస్తారన్నారు. లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులకు టీ షట్స్ను టీడీపీ ఎంపోవర్మెంట్ సెంటర్ వారు అందిస్తారని తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు హాజరవ్వాలని పిలుపునిచ్చారు. క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నారా లోకేష్ వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్లను ప్రతి యేటా నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్లతో మెరికల్లాంటి క్రీడాకారులు వెలుగులోకి వస్తారన్నారు

# నారా లోకేష్ సహకారంతో 60 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

మంగళగిరి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీ శక్తి ద్వారా దుగ్గిరాల మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలకు సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 38వ బ్యాచ్లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 60 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కుట్టు మిషన్లు అందుకున్న లబ్ధిదారులు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ ఇంటి దగ్గరే ఉండి పని చేసుకునే విధంగా మహిళల జీవనోపాధికి నారా లోకేష్ స్త్రీ శక్తి ద్వారా ఆసరా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో స్త్రీశక్తి ద్వారా ఉచితంగా



శిక్షణ పొంది మిషన్లు అందుకున్న మహిళలు ఆయా కుటుంబాలకు అండగా నిలబడుతున్నారని చెప్పారు. తాడేపల్లి ప్యాలెస్ను వేదికగా చేసుకుని సైకో జగన్ రెడ్డి ఈ నాలుగున్నరేళ్లల్లో ఎన్నో అక్రమాలు, అవినీతి, దౌర్జన్యాలు చేశారని విమర్శించారు. అందుకోసమే నేడు ఎక్కడ చూసినా వైసీపీ పట్ల వ్యతిరేకత వ్యక్తం అవుతోందన్నారు. సైకో జగన్ పాలనపై ప్రజలు విసిగిపోయి టీడీపీ వైపు చూస్తున్నారని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో మహిళ ఓటు అనే ఆయుధంతో అరాచక వైసీపీని పారద్రోలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, నియోజకవర్గ కార్యనివాహక కార్యదర్శి తోట భూలక్ష్మీ, ఎం పద్మావతి, వి స్వరూప, కె అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్ యుతో కలిసి సరికొత్త ఆవిష్కరణ ల అభివృద్ధికి కాలిఫోర్నియా స్టేట్ యూనివర్శిటీ సిద్ధం




తాడేపల్లి, మేజర్ న్యూస్: అమెరికాలోని బర్కిలీకి చెందిన కాలిఫోర్నియా స్టేట్ యూనివర్శిటీ మేనేజ్ మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సోలొమన్ దార్విన్ సోమవారం నాడు తన ప్రతినిధుల బృందంతో కలిసి తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీని సందర్శించారు. అంతర్జాతీ య సంబంధాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు బృందానికి స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.కిషోర్ బాబు మాట్లాడుతూ కాలిఫోర్నియా స్టేట్ యూనివర్శిటీకు కెఎల్ డీమ్డ్ యూని వర్శిటీల మధ్య కొనసాగుతున్న వివిధ విద్యా, పరిశోధన కార్యకలా పాల గురించి కాలిఫోర్నియా స్టేట్ యూనివర్శిటీ ప్రతినిధులు తమతో చర్చించినట్లు తెలిపారు. గతంలో ప్రవేశ పెట్టిన స్మార్ట్ విలేజ్ కార్యక్రమాన్ని కాలి ఫోర్నియా యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ సోలొమన్ దార్విన్ ప్రశంశిం చారని అన్నారు. ఇన్నోవేషన్ ద్వారా ఏవిధంగా ఆర్థిక అభివృద్ధి చేయవచ్చనే అంశాలపైన మానేజ్ మెంట్ విద్యార్థులకు అవగాహన కల్పించారని అన్నారు. డిజైన్ థింకింగ్ అండ్ ఇన్నోవేషన్ డైరెక్టర్ డాక్టర్ కె.నరసింహరాజుతో కలిసి ఇన్నోవేషన్ రంగంలో రెండు యూనివర్శిటీల మధ్య సహకారం గురించి చర్చలు జరిపించినట్లు తెలిపారు. అనంతరం ఆయన డీన్ అకడమిక్స్ డాక్టర్ హరికిరణ్ వేగే తో పాటు పలువురు విద్యావేత్తలను కలుసుకుని కెఎల్ యు విద్యార్థులకు తమ సహకారాన్ని విస్తరించే మార్గాలపైన, రెండు విశ్వవిద్యాలయాలు ఒకదానికొకటి క్రెడిట్లను గుర్తించడంలో ఎదురయ్యే సవాళ్లపైన చర్చించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల, అధ్యాపకుల మార్పిడిలో సహకారాన్ని మరింత పెంచాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. కాలిఫోర్నియా స్టేట్ యూనివర్శిటీ బర్కిలీ నుండి వచ్చిన ప్రతినిధుల బృందాన్ని వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్ధసారథి వర్మను అధికారికంగా కలిసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్బంగా ప్రొఫెసర్ డాక్టర్ సోలొమన్ దార్విన్ ను విసి డాక్టర్.జి. పార్ధసార దివర్మ, అంతర్జాతీయ సంబంధాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ప్రో-వైస్ చాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, పాల్గొన్నారు

# జీవో విడుదల చేసేదాకా సమ్మె కొనసాగింపు : సిఐటియు నేత రమేష్ బాబు

పొన్నూరు ప్రతినిధి, మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ నిరవధిక సమ్మెలో భాగంగా పొన్నూరు పట్టణంలోని ఆచార్య ఎన్జీరంగా విగ్రహం వద్ద మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ నిరవధిక సమ్మె సోమవారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సోమవారం పొన్నూరు మండల సిఐటియు కార్యదర్శి నిమ్మకూరి రమేష్ బాబు మాట్లాడుతూ యూనియన్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపిన అనంతరం



మున్సిపల్ కార్మికులకు సంబంధించి రూ.21వేలు జీతం ఇవ్వడానికి ఏపీ సర్కార్ ఒప్పుకున్నదన్నారు. కానీ జీవో మాత్రం విడుదల చేయలేదన్నారు. జీవో విడుదల చేసేదాకా ఈ మున్సిపల్ పారిశుధ్య కార్మికుల నిరసన దీక్షలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు సిఐటియు మున్సిపల్ కార్మికుల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు . మంగమ్మ .భూషమ్మలతోపాటు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీను సందర్శించిన జపాన్ ప్రతినిధులు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీను సోమవారం న్యూఢిల్లీలో గల అంబసీ ఆఫ్ జపాన్ ప్రతినిధులు సందర్శించారు. ముందుగా అంబసీ ఆఫ్ జపాన్ ప్రతినిధులైన కౌన్సిలర్ కెంటారో ఒరిటా, సెకండ్ సెక్రటరీ రైతా సైటో, అడ్మినిస్ట్రేటివ్ అటాచీ రికుతో ఐటోలకు విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ గుంటూరు రీజియన్లోని విద్యార్థులు నేర్చుకోవడానికి వీలుగా జపనీస్ లాంగ్వేజ్ సెంటర్ను విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏర్పాటు చేయాలని జపాన్ ప్రతినిధులను కోరారు. అంతేకాకుండా స్టూడెంట్స్, ఫ్యాకల్టీ ఎక్స్చేంజ్, అకడమిక్, పరిశోధన, కన్సల్టెన్సీ, ఎంటర్ప్రెన్యూర్షిప్ ప్రోగ్రామ్స్ను అభివృద్ధి చేసుకోవడానికి అవగాహన ఒప్పందం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వీటితో పాటు జాయింట్ మాస్టర్స్, పీహెచ్డీ ప్రోగ్రామ్లను కూడా ప్రారంభిచేలా కృషి చేయాలని కోరారు. ముఖ్య అతిథిగా యూనివర్సిటీకు విచ్చేసిన అంబసీ ఆఫ్ జపాన్ ప్రతినిధులైన కౌన్సిలర్ కెంటారో ఒరిటా మాట్లాడుతూ రాబోయే కాలంలో ఇండియా-జపాన్ దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు సరికొత్త టెక్నాలజీ, ఇండస్ట్రీ, అకడమియా ప్రోగ్రామ్స్ను రూపొందిచడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జపాన్ దేశంలో యువ ఇంజినీర్లకు లక్షల్లో ఉపాధి అవకాశాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తమ దేశంలో యువ ఇంజనీర్ల కొరత అధికంగా ఉందని... అందుకే మేము యువ ఇంజనీర్లతో పాటు అన్%--%స్కిల్డ్ లేబర్ కోసం యువత అధికంగా ఉన్న ఇండియా వైపే చూడాల్సి వస్తుందన్నారు. గుంటూరు రీజియన్లోని ప్రజలకు ఉపయోగపడేలా జపనీస్ లాంగ్వేజ్ సెంటర్ను ఏర్పాటు చేయడానికి సానుకూలంగా స్పందించారు. అనంతరం జపాన్ ప్రతినిధులు విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్ను నిర్వహించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణం, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయవాదులను ఆదుకుంది జగనన్నే



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : న్యాయవాదుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమే అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు జిల్లా న్యాయవాదులు పెద్ద ఎత్తున సోమవారం చంద్రమౌళి నగర్, సాయిబాబారోడ్డు లోని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి సోమవారం తరలివచ్చి విడదల రజినికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పోలూరి వెంకటరెడ్డి, ఇతర లాయర్లు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. విడదల రజిని గెలుపు కోసం లాయర్లంతా ఏకమై పనిచేస్తామని పేర్కొన్నారు. జగనన్నకు అండగా ఉందాం ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ కొత్తగా లా గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన యువ లాయర్లు వృత్తిలో నిలదొక్కుకునేలా జగనన్న ఆర్థిక సాయం అందిస్తున్నారని తెలిపారు. ఒక్కొక్కరికి ఏడాదికి రూ.60 వేల చొప్పున.. మూడేళ్లకు మొత్తం రూ.1.80 లక్షలు ఇస్తోందని, ఏడాదికి రెండుసార్లు నిధులు వారి ఖాతాల్లో జమచేస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 2,807 మంది జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5,000 స్టైఫండ్ చొప్పున అందజేస్తున్న తొట్ట తొలి ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని తెలిపారు. మొత్తం 6,069 మంది యువ న్యాయవాదులకు ఈ నాలుగున్నరేళ్లలో మొత్తం రూ.49.51 కోట్ల ఆర్థికసాయం అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందని పేర్కొన్నారు. న్యాయవాదుల సంక్షేమం కోసం అడ్వకేట్ జనరల్ ఆధ్వర్యంలో లా, ఫైనాన్స్ సెక్రటరీలు సభ్యులుగా రూ.100 కోట్లతో అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు. దీనివల్ల కోవిడ్ బాధిత న్యాయవాద కుటుంబాలకు ఏకంగా రూ.52 లక్షల మేర ఆర్థిక సాయం అందజేసే వీలు ఏర్పడిందని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలోనే న్యాయవాదులను ఆదుకునేందుకు ఏకంగా 7,733 మందికి రూ.11.56 కోట్లు మేర రుణాలు కూడా అందజేశామని గుర్తుచేశారు. 14,848 మంది అడ్వొకేట్లకు మెడిక్లెయిమ్ పాలసీ కింద రూ.11.41 కోట్లు చెల్లించిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని చెప్పారు. అలాంటి జగనన్నకు అందరం పూర్తిస్థాయిలో అండగా నిలబడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలూరి వెంకటరెడ్డితోపాటు రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు సీడీ భగవాన్. జిల్లా వైఎస్సార్సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు కె.వి.రమణారెడ్డి. పోకల వెంకటేశ్వర్లు. వజ్రాలు రాజశేఖర్ రెడ్డి. వాసం సూరిబాబు. క్రాంతి కృష్ణారెడ్డి. ఆర్. మాధవి. బార్ కౌన్సిల్ మెంబర్. అనిల్, ఎం.శ్రీనివాసరావు. పల్లవి కృష్ణ, అశోక్, సుబ్బారెడ్డి, బి.కోటేశ్వరరావు, భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఇందిరా, నజీరా, వేముల ప్రసాద్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఎస్మా అంగన్వాడీలకు వర్తించదు : బాజీ సాహెబ్



పొన్నూరు ప్రతినిధి, మేజర్ న్యూస్: ఎస్మా అంగన్వాడీ వర్కర్లకు అండ్ హెల్పర్లకు వర్తించదని, అంగన్వాడీలు ఎస్మా పరిధిలోకి రారని పొన్నూరు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ సాహెబ్ స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దీక్షలు చేస్తున్న అంగన్వాడీల దీక్షా శిబిరాన్ని పొన్నూరు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ సాహెబ్ శనివారం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్మా చట్టంతో భయపెట్టి ఉద్యమాన్ని నీరుగార్చేందుకు ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. అవసరమైతే అంగన్వాడీలకు న్యాయ సహాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అంగన్వాడీల న్యాయమైన కోరికలను వెంటనే తీర్చాలని బాజీ సాహెబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# స్పందనకు 10 అర్జీలు: తహసీల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్

పొన్నూరు ప్రతినిధి, మేజర్ న్యూస్: పొన్నూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి 10అర్జీలు అందినట్లు పొన్నూరు తహసీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాథ్ సోమవారం తెలిపారు. స్పందనలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపి సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని అభివృద్ధి చేద్దాం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరులో గోరంట్ల వద్ద గల కార్మెల్ సేవా సదన్ మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని అభివృద్ధి చేసి 70 మంది అనాథలైన మానసిక వికలాంగులను ఆదుకుందామని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి పేర్కొన్నారు . మానవత ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ కార్మెల్ సేవా సదన్ ఆశ్రమాన్ని సందర్శించి , ఆశ్రమ పరిస్థితులను మానవత బృందం పరిశీలించింది. 2500 గజాల విస్తీర్ణంలో ఉన్న ఆశ్రమానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణాన్ని దాతల సహకారంతో చేపట్టాలని నిర్ణయించింది. దాదాపు 10 లక్షల వ్యయం అయ్యే ప్రహరీ గోడ నిర్మాణానికి ఫిబ్రవరి 9వ తేదీ ఉదయం 9 గంటలకు భూమి పూజ నిర్వహించి ప్రహరీ గోడ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. శర్వాణి రెడీ మిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రహరీ గోడ నిర్మాణానికి కావలసిన కాంక్రీట్ ను ఉచితంగా అందిస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ నిర్భాగ్యులైన, అనాథలైన, దుర్భర జీవితాన్ని కొనసాగిస్తూన్న 70



మంది మానసిక వికలాంగులను గత దశాబ్ద కాలంగా ఆదుకుంటున్న కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు డాక్టర్ జాక్ క్లమాకస్ సేవలను కొనియాడారు. డాక్టర్ జాక్ క్లమాకస్ ప్రసంగిస్తూ నిర్భాగ్యులను ఆదుకోవడం ద్వారా గొప్ప సంతృప్తిని పొందుతున్నానని తెలిపారు. నిర్భాగ్యులకు ఆహారం, వసతి కల్పించడం ద్వారా వారు పొందే సంతృప్తి ద్వార ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. మానవత చైర్మన్ పావులూరి రమేష్ ప్రసంగిస్తూ జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ్ రెడ్డి తన మనవరాలు స్నేహ 15వ జన్మదినోత్సవాన్ని మానసిక వికలాంగుల మధ్య జరుపుకోవడం ఆ సందర్భంగా వారందరికీ భోజన వసతి కల్పిం చడంఅభినందనమన్నారు. ఏడాదిలోపు ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి చేసి మంచి మొక్కలను నాటి పరిశుభ్రమైన, ఆహ్లాదక రమైన పరిస్థితులను కల్పిస్తామని పేర్కొ న్నారు. మానవత సభ్యులందరూ అభాగ్యు లను ఆదుకునే మహా యజ్ఞంలో భాగస్వా ములు అవుతారని వివరించారు. గుంటూ రు నగరంలో దయార్థ హృదయం గలవా రందరూ కార్మెల్ సేవాసదన్ సందర్శించి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవతా ప్రెసిడెంట్ పి. విమల కుమారి, మానవత సెక్రెటరీ వి. సుబ్రహ్మణ్యం, ఫౌండర్ సెక్రెటరీ Y. రమణ బాబు, సి.హెచ్. శివాజీ, రాజశ్రీ, సయ్యద్ షరీఫ్, మానవతా మహిళ విభాగం చైర్మన్ పి. విజయలక్ష్మి, రోటరీ క్లబ్ ప్రెసి డెంట్ కొమ్మాలపాటి శ్రీనివాసరావు, ప్రముఖ దాత వై. ఎన్. ఆర్ .రమేష్, దీక్షిత ఫౌండేషన్ చైర్మన్ వై. శ్రీ కృష్ణ, మానవత సలహాదారులు పావులూరి శ్రీని వాసరావు , తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# స్పందన అర్జీలను తక్షణమే పరిష్కరించాలి : జెసి రాజకుమారి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా నలుమూలల నుండి జిల్లా కేంద్రానికి వచ్చి స్పందనలో అందించిన ఫిర్యాదులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రవీంద్ర రావు, లక్ష్మీ కుమారి , కె. స్వాతి , డ్వామా పీడీ వెంకట శివరామి రెడ్డి , ఆర్డీఓ పి. శ్రీఖర్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 236 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజల నుండి అందిన స్పందన అర్జీలను క్షుణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీ ఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి పోటీలు జనవరి 10 వ తేది నుండి 30 వ తేది వరకు నిర్వహించడానికి గ్రౌండ్ ప్రిపరేషన్ పనులు పూర్తి చేసి పోటీలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జనవరి 9 నుండి 18 వ తేది వరకు జన్ భాగిదారి కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి అధికారులకు సూచించారు. స్థానిక శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో డిసెంబర్ 23 వ తేది నుండి 29 వరకు జరిగిన నంది నాటకోత్సవాలు విజయవంతంగా నిర్వహించినందుకు సదరు కమిటీ సభ్యులైన అధికారులకు జ్ఞాపికను అందించి అభినందించారు. కార్యక్రమంలో పీడీ హౌసింగ్ వేణుగోపాల్, డియం అండ్ హెచ్ డా. విజయలక్ష్మీ, ఎస్.ఈ పంచాయితీ రాజ్ గుర్రం బ్రహ్మయ్య, సిపిఓ శేషశ్రీ, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి, ఎల్ డి యం మహీపాల్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలను విచారించి పరిష్కరించాలి: ఎస్పి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: స్పందన అర్జీలను క్షేత్రస్థాయిలో విచారించి వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్ కోరారు. గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన బాధితులు పలు అంశాలపై ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వృద్ధుల, మహిళల పిర్యాదులకు అదిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ కోరారు. స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు మరియు ఇతరత్రా కారణాలతో ప్రజలు ఫిర్యాదులు చేశారు. కార్యక్రమంలో క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, సి సి యస్ డిఎస్పి ప్రకాష్ బాబు, మరియు డి సి ఆర్ బి డిఎస్పి శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి రత్న స్వామి, స్పెషల్ బ్రాంచ్ సిఐ రాజశేఖరరెడ్డి, శ్రీనివాస రావు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# 165 తెలంగాణ మద్యం సీసాలు స్వాధీనం

గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్: రహస్యంగా తెలంగాణ మద్యం సీసాలను విక్రయిస్తున్న పాలెం రామమోహన్ రావు అనే వ్యక్తిని సోమవారం గుంటూరు సెబ్ -2 పోలీసులు అరెస్ట్ చేశారు. అతని నుంచి వివిధ బ్రాండ్లు 165 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నగర శివారు గోరంట్ల టెలికం నగర్ ఒకటో లైన్ కు చెందిన ఇతను మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందినది. ఈ నేపథ్యంలో సబ్ ఈఐ కే కర్ణ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. మద్యం సీసాలతో పాటు ద్విచక్ర వాహనం, సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ ఏఎస్పి వెంకటేశ్వరరావు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మొత్తం విలువ రూ.1.80 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఏఎస్పీ అభినందించారు.



## జీసస్ గాస్పెల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శాంతి సువార్త పండుగలు

మంగళగిరి, మేజర్ న్యూస్: జీసస్ గాస్పెల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శాంతి సువార్త కుటములు సోమవారం ప్రారంభమైయ్యాయి. ఈనెల 8 ,9 ,10 ,11 ,12 తేదీలలో ప్రతిరోజు ఉదయం 11 గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం 6.30 గంటల వరకు జరుగుతాయని. జీసస్ గాస్పెల్ అసోసియేషన్ అధ్యక్షుడు రావూరి మోషే బాబు తెలిపారు. సోమవారం మోషే బాబు మీడియాతో మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరిగే ఈ శాంతి సువార్త పండుగలు మంగళగిరి తెనాలి బైపాస్ ఫ్లైఓవర్ డౌన్ అందే చంటి ప్లాట్స్ నందు సోమవారం నుంచి శుక్రవారం రాత్రి వరకు జరుగుతాయన్నారు. 1967లో జీసస్ గాస్పెల్ అసోసియేషన్ ను వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ రావూరి దేవదాస్, సుగుణమ్మ, జీసస్ గాస్పెల్ అసోసియేషన్ ను ప్రపంచ శాంతి కోసం స్థాపించారు అని అన్నారు. దూర ప్రాంతాలను వచ్చే వారందరికీ భోజనం ఏర్పాటు చేయటం జరిగిందని రావూరి పేర్కొన్నారు. రోగుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయబడతాయి. ప్రత్యేకంగా జేజీఏ క్వయర్ వారిచే సుము సుమధుర గీతములు ఆలపించబడతాయని రావూరి వెల్లడించారు. పాస్టర్ రావూరి దేవపాల్, హదస్స, సంఘస్తులు ప్రేమతో ఆహ్వానిస్తున్నారు. అందరూ పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. అందరూ పాల్గొని దైవ దీవెనలు పొందాలని తెలిపారు.

## 256 మందితో ప్రత్యేక పుస్తకం ఏర్పాటు



గుంటూరు ,మేజర్ న్యూస్ : ప్రపంచంలో ప్రసిద్ధులైన పురుషులను హీరోస్ అంటారు. మరి స్త్రీలైతే? షీరోస్ అనవచ్చు కదా! మనదేశంలో విభిన్నమైన రంగాలలో పేరు ప్రఖ్యాతులు సాధించిన మహిళలు చాలామంది ఉన్నారు. అందులో చాలామంది పేర్లు కూడా మనలో చాలామంది విని ఉండక పోవ చ్చును. అలాంటి ' షీరోస్' ను ఈతరం చిన్నారులకు పరిచయం చేయడం కోసం ఒక పుస్తకాన్ని రూపొందించారు ప్రవాస భారతీయుడు డాక్టర్ జాస్తి శివరామకృష్ణ. వైవిధ్యంతో నిండిన సామాజిక నేపథ్యం, విభిన్న రంగాలలో ఈ మహిళలు చేసిన పనులు ఆదర్శంగా తీసుకొని ఈ పుస్తకం ' షీరోస్' రూపకల్పన జరిగింది. అమెరికాలో ప్రొఫెసర్ గా ఉంటున్న ఈ ప్రాంతపు నివాసి డాక్టర్ జాస్తి శివరామకృష్ణ ఆలోచనలతో మొదలైన ఈ పుస్తకంలోని చిత్రాల రూపకల్పన బాబు దుండ్రపెల్లి, %వీ.ఖీ. ానా% చేశారు. ప్రస్తుతం ఏడవ తరగతి చదువుతున్న అహల అనే చిన్నారి ఈ పుస్తకంలోని రచనలు చేయడంలో సహకరించడం విశేషం. మూడు నాలుగేళ్ల శ్రమ ఫలితం ఈ పుస్తకం షీరోస్ (ఇంగ్లీష్). ప్రతి పేజీలో ఒక షీరోని గురించిన చిత్రం,ఆమెకు సంబంధించిన వివరాలతో వస్తున్న పుస్తకమిది. అపురూపమైన ' షీరోస్' పుస్తకం శ్రీవెంకటేశ్వర బాలకుటీర్, చేతన వంటి సంస్థల వ్యవస్థాపకురాలు, గొప్ప విద్యావేత్త, సంఘ సేవకురాలు డాక్టర్ నన్నపనేని మంగాదేవి కి అంకితం ఇవ్వడం, ఈ సందర్భంలో 15 పాఠశాలలకు సంబంధించిన బాలికలు, ఈ 256 మంది 'షీరోస్' లాగా ఏకపాత్రలు ప్రదర్శించడం, ఇందుకు వేదికగా చేతన ఉపయోగపడడం చాలా ఆనందించాల్సిన అంశం. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్, ఈ అంశాల పైన క్విజ్ వంటి కార్యక్రమాలు కూడా ఉంటాయి. 9వ తేదీ మంగళవారం సాయంత్రం చేతన ప్రాంగణంలో ఈ 256 మంది బాలికలు, అతిథులతో కలిసి ఈ పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. తెలుగు గిజుభాయ్ గా ప్రసిద్ధులైన విద్యావేత్త డాక్టర్ సి ఏ ప్రసాద్, శ్రీవెంకటేశ్వర బాలకుటీర్ నిర్వాహకులు దుర్గా రఘురామ్ , వివిఐటి, వివా డైరెక్టర్ కె. శ్రీనివాసరావులు నిర్వహణలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

## హారం చోరీ చేసిన వ్యక్తి అరెస్ట్



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు నగరంలోని ఒక కళ్యాణ మండపంలో బంగారపు హారాన్ని చోరీ చేసిన షేక్ సైదు బాబు అనే వ్యక్తిని సోమవారం పట్టాభిపురం పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరు నగరం మల్లికార్జున పేట 5వ లైనుకు చెందిన అతని నుంచి 129 గ్రాముల హారాన్ని ఎస్పై విజయ్ కుమార్ స్వాధీనం చేసుకున్నట్లు పట్టాభిపురం సిఐ వీరేంద్ర బాబు విలేకరుల సమావేశంలో తెలిపారు. అతన్ని కోర్టులో హాజరు పరచనున్నట్లు సిఐ తెలిపారు. కేసులో ప్రతిభ చూపిన సిఐ ఎస్ఐ తో పాటు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆరిఫ్ అఫీజ్, వెస్ట్ డిఎస్పి ఉమామహేశ్వర్ రెడ్డి అభినందించారు.

# పేద మహిళలకు ప్రెజర్ కుక్కర్లు అందచేసిన మన్నవ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మన్నవ మోహనకృష్ణ ఛారిటిబుల్ ట్రస్ట్ ద్వారా వెయ్యి ప్రెజర్ కుక్కర్లు నియోజకవర్గంలోని మహిళలకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మన్నవ మాట్లాడుతూ తమకు గొప్పగా మేలు చేసి ఉద్ధరిస్తాడని ఆశపడి ఓట్లేసిన ప్రజలకు నాలుగున్నరేళ్లుగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నరకం చూపించారని విమర్శించారు. వస్త్రాల కోసం పోతే ఉన్న వస్త్రాలు ఊడిపోయిన చందంగా ఆయన పరిపాలన ఉందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఎద్దేవా చేశారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో మధ్యతరగతి ప్రజలు పేదలుగా... పేదలు మరింత పేదరికంలోకి నెట్టబడ్డారని, ఫలితంగా పేద ప్రజలకు ప్రాథమిక అవసరాలైన కూడు, గుడ్డ, గూడు వంటి వాటికి దూరమౌ తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు అండగా నిలిచేందుకు ఇప్పటికే తన మన్నవ మోహనకృష్ణ ఛారిటిబుల్ ట్రస్ట్ ద్వారా గత పదేళ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసామని మన్నవ మోహ నకృష్ణ తెలిపారు. అందులో భాగంగానే నేడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని సామాన్య, మధ్యతరగతి పేదలకు అవసరమైన గృహోపకరణాల్లో భాగంగా 1000 ప్రెజర్ కుక్కర్లు పంపిణీ చేసామన్నారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా తమ ఛారిటిబుల్ ట్రస్ట్ అనేక సేవలు అందిస్తోందని ఈ ఏడాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పేద మహిళలకు వెయ్యి ప్రెజర్ కుక్కర్లు అందిస్తున్నట్లు మన్నవ మోహనకృష్ణ తెలిపారు. పేదలపై, సామాన్య ప్రజలపై అధికంగా పన్నులు వేసి పీక్కుతినడమే కాకుండా నిత్యావసరాల ధరలతో పాటు పెట్రోల్, డీజీల్, ఆర్టీసీ ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు, ఇంటి పన్ను, ఆస్తి పన్ను, రోడ్డు పన్ను ఇలా అన్ని విధాలుగా పన్నులు భారీగా పెంచి దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా చెత్తపై పన్ను, మరుగుదొడ్డిపై పన్నులు అంటూ ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తూ ఆర్థికంగా దెబ్బతీశారని అన్నారు. పట్టణాల్లోని మధ్యతరగతి జీవులపై అధికంగా పన్ను భారాలు వేయడంతో వారిలోని కొనుగోలు శక్తి తగ్గిపోయిందన్నారు. ఇక పేదలు, రోజువారి కూలీల పరిస్థితి చూస్తుంటే జాలేస్తుందని, సంక్షేమం పేరుతో రూ.10 ఇచ్చి రూ.100 దోచుకుంటున్నారని మన్నవ మోహనకృష్ణ ధ్వజమెత్తారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం సాధ్యమని పేదలను సంపన్నులను చేయగలిగిన సత్తా ఒక్క టీడీపీకే ఉందన్నారు. మహిళా అభ్యున్నతికి పాటుపడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన నాయకుడు ఎన్టీఆర్, మహిళల కోసం ప్రత్యేక యూనివర్సిటీని స్థాపించింది ఎన్టీఆర్ అని మోహన కృష్ణ అన్నారు. మహిళలకు ఆర్థికంగా, రాజకీయంగా, సాంఘికంగా మహిళా అభ్యున్నతికి పాటుపడిన పార్టీ తెలుగుదేశం అని, త్వరలో చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యాక మహిళలకు ఆర్టీసీ బస్సు లో ఉచిత ప్రయాణం, ప్రతి ఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్ళు దాటిన ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు, చదుకుంటున్న ఇంట్లోని ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15000 రూపాయలు చంద్రబాబు నాయుడు గారు ఇవ్వబోతున్నారు అని మోహన కృష్ణ అన్నారు. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా ఎప్పుడెప్పుడు ఈ వైసీపీ ప్రభుత్వాన్ని వోడగొట్టాలని మహిళలంతా ఎదురుచూస్తున్నారు అని మన్నవ మోహన కృష్ణ అన్నారు.

# డిమాండ్లు నెరవేరేవరకు కార్మికుల గొంతుకై జనసేన నినదిస్తుంది : ఆళ్ళ హరి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పారిశుద్ధ్య కార్మికులు , ఇంజినీరింగ్ , ఎలక్ట్రికల్ ఒప్పంద ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికై చేస్తున్న పోరాటానికి జనసేన పార్టీ వెన్నుదన్నుగా నిలుస్తుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. డిమాండ్ల పరిష్కారానికై సాగే ఉద్యమంలో కార్మికుల గొంతుకై జనసేన పార్టీ నినదిస్తుందన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మె 13వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో సోమవారం నగరపాలక సంస్థ నుంచి కలక్టరేట్ వరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో కార్మిక సంఘాలకు మద్దతుగా జనసేన , టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల ఉసురు పోసుకోవటం ముఖ్యమంత్రికి మంచిది కాదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చమంటే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి శివాలెత్తి పోతున్నాడని మండిపడ్డారు. కార్మిక సంఘ జే ఏ సీ సభ్యులు సోమి శంకరరావు మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర సమయంలో సైతం ప్రాణాలకు తెగించి పోరాడిన పారిశుద్ధ్య కార్మికులపై ప్రభుత్వం చిన్నచూపు చూడటం శోచనీయమన్నారు. ప్రభు త్వం ఇచ్చే చాలీచాలని జీతంతో కార్మికుల కుటుం బాలు కొన్నిసార్లు పస్తులుండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించే క్రమంలో ఎంతోమంది కార్మికు లు అనారోగ్యం పాలవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగొచ్చి కార్మికుల కష్టానికి తగ్గట్టు ప్రతిఫలాన్ని అందించాలని కోరారు. రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్ , జనసేన నాయకులు గద్దం రోశయ్య , సయ్యద్ షర్ఫుద్దీన్ , టీ యన్ టీ యు సీ రాష్ట్ర నాయకులు నారా జోషి , మదమంచి జోషి , కాకర్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయలేని ప్రభుత్వం - రావిపాటి విమర్శ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఇచ్చిన హామీలు అమలు చేసి జాబ్ క్యాలెండర్-2024 విడుదల, మెగా డిఎస్సి నిర్వహణ,గ్రూప్ 1,2 అభ్యర్థుల వయోపరిమితి పెంపు ,రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీ పోస్టుల భర్తీ ,పరిశ్రమలు స్థాపన,పెట్టుబడుల ఆకర్షణ ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పన వంటి హామీలు అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయానికి నిరసన ప్రదర్శనగా వెళ్లి ప్రధాన ద్వారం ఎదుట నిరసన తెలిపి జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి ప్రభుత్వానికి తెలియజెయ్యాలని కోరారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రంలో ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు ఎన్నికల హామీలలో భాగంగా రాష్ట్రంలో వివిధ శాఖల్లో 2.36 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి అధికారంలో రాగానే అన్ని భర్తీ చేస్తామని చెప్పారు.అలాగే ప్రతిఏటా మెగా డిఎస్సి నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామ న్నారు. ఉద్యోగాల విప్లవం తీసుకొస్తామన్న ముఖ్య మంత్రి ఆ ఊసే ఎత్తని పరిస్థితి. చివరకు CMIE నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 నాటికి 4.0 శాతం ఉన్న నిరుద్యోగిత శాతం డిసెంబర్ 2023 నాటికీ 6.6 శాతానికి పెరిగింది. నిరుద్యోగ రేటు జాతీయ స్థాయిలో 17.23 శాతం ఉంటే రాష్ట్రంలో 35.14 శాతం ఎక్కువ అంటే రెండింతలు ఏపి లో ఎక్కువగా ఉన్నారని తెలిపింది. అంటే రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల్లో 73 శాతం పట్టభద్రులే.వైకాపా ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ రేటులో ఏపి ప్రథమ స్థానంలో ఉండటం బాధాకరం అన్నారు. రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ 2019-2023 వరకు ప్రభుత్వం చేసిన నోటిఫికేషన్ల జాప్యం వలన ఎంతోమంది వయోపరిమితి కోల్పోయారు వయోపరిమితి కోల్పోయిన అభ్యర్థులకు 42 ఏళ్ల నుండి 44 ఏళ్లకు పెంచి సడలింపును ఇస్తూ ఆదుకోవాలన్నారు. ఉద్యోగ భద్రత లేక మరియు మత్తు పదార్థాలకు బానిసలయ్యి గడచిన 4 ఏళ్లలో వేలమంది బలవన్మరణాలకు ఆరోగ్యాలు పాడయ్యి 21,575 మంది అసువులు బాసారు. ఇకనుండయినా నిరుద్యోగుల ఆత్మహత్యలు ఆపాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, జిల్లా తెలుగుయువత ప్రధాన కార్య దర్శి షేక్ నాగుల్ మీరా బాబు, జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్, అధికార ప్రతినిధి షేక్ షుకూర్, కార్యదర్శి మావవరపు దాసు,గుంటూరు పశ్చిమ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ ఇమ్రాన్, కార్యనిర్వాహక కార్యదర్శి కోలా మల్లికార్జున రావు,గుంటూరు తూర్పు తెలుగుయువత ఉపాధ్యక్షులు ఉప్పుటూరి వెంకటేష్,కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీపతి రాంబాబు,టీడీపీ నాయకులు కొల్లా నాగుల్,బుజ్జి, రామారావు,తెలుగుయువత నాయకులు శేషాద్రి సాంబశివరావు,ఎ గొత్తూరి వెంకటేశ్వరావు,చిక్కాల శివరామ కృష్ణ,శొంఠినేని అనిల్,గాలి ఉపేంద్ర,చింతా వినోద్,బుల్లా కుమార్ బాబు తథితరులు పాల్గున్నారు.

# కాగిత సమక్షంలో ఉప్పల కలవగుంటలో టీడీపీలో చేరిక



పెడన, మేజర్ న్యూస్ : మండల పరిధిలోగల ఉప్పల కలవగుంట గ్రామంలో కొంతమంది వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరారని తెలుగుదేశం పార్టీ విని విధానాలు నచ్చి తమ పార్టీ కండువా కప్పుకున్నారని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసేందుకు పార్టీ కోసం కష్టపడి పని చేస్తామని గ్రామ ప్రజలు తెలిపారని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కాగిత ప్రసాద్ తెలిపారు. మేరకు పార్టీలో చేరిన కార్యకర్తలకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి, టిడిపి, జనసేన కండువాలు కప్పి ఆహ్వానించారు. సందర్భంగా కాగిత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విధి విధానాలు నచ్చి వైసిపి వల్ల విసిగిపోయి పూర్తిగా నష్టపోతున్నామని తమ పట్టించుకునే నాధుడే లేడని తమ పార్టీ తీర్థం పుచ్చుకున్నారని తెలిపారు. రాబోయే కాలంలో ఇంకా చేరికలు తిరిగి నియోజకవర్గంలో వైసిపి పూర్తిగా కనుమరుగు అవుతుందని పేర్కొన్నారు. అనంతరం కొనకళ్ళ మాట్లాడుతూ ఈ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే జనసేన తెలుగుదేశం పార్టీ కలిపి ప్రభుత్వాన్ని ఏర్పరిస్తేనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అలాగే నారా చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ఈ రాష్ట్రానికి ఒక రాజధాని అనేది, రైతులకు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పూర్తి అవుతుందని,వివిధ కంపెనీలు ఈ రాష్ట్రానికి వచ్చి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి అన్నారు. కావున ఈ పార్టీ కోసం కాగిత కృష్ణ ప్రసాద్ గెలుపు కోసం కష్టపడి కృష్ణ ప్రసాద్ ని పెడన ఎమ్మెల్యే గా గెలిపించుకుని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు నియమించుకుంట్టామని ఉప్పల కలవగుంట్ట గ్రామం లొ వైసీపీ నాయకులు టిడిపిలో చేరడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పెడన నియోజవర్గ సమన్వయకర్త పంచకర్ల సురేష్, మండల పార్టీ అధ్యక్షులు శలపాటి వీర ప్రసాద్, జడ్పిటిసి ఆర్జా నగేష్, ప్రధాన కార్యదర్శి సిరం ప్రసాద్, నియోజకవర్గం పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు, తదితరులు ఉన్నారు.

# అభివృద్ధికి చిరునామాగా మైలవరం

### ప్రగతి బాట పడుతున్న పల్లెలు

### కొటికలపూడిలో గ్రామీణ ఆరోగ్య కేంద్రం, ఉద్యాన సేకరణ కేంద్ర భవనాలు ప్రారంభం

### భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



జి.కొండూరు మేజర్ న్యూస్ : మైలవరం నియోజకవర్గం అభివృద్ధికి చిరునామాగా నిలుస్తోంది. స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ప్రత్యేకమైన శ్రద్ధ కారణంగా పల్లెలు ప్రగతిబాట పడుతున్నాయి. ముఖ్యంగా గ్రామాల్లో పరిపాలన సౌలభ్యం కోసం సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు నిర్మిస్తున్నారు. గ్రామాలకు స్వంత ఆస్తులను సమకూర్చుతున్నారు. సాధ్యమైనంత ఎక్కువ నిధులు తెచ్చి జిల్లాలోనే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారు. ఇబ్రహీంపట్నం మండలం కొటికలపూడి గ్రామంలో రూ.20.80 లక్షల వ్యయంతో వైయస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనంతో పాటు, రూ.15 లక్షలతో నిర్మించిన ప్రేమధార రైతు ఉత్పత్తుల పరస్పర సహకార సహాయక సంఘం ఉద్యాన సేకరణ కేంద్ర భవనాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కొటికలపూడి గ్రామ నాయకత్వాన్ని అభినందించారు. అందరూ ఐకమత్యంగా ఉండి గ్రామంలో ఏకాభిప్రాయంతో అభివృద్ధి పనులు చేపడుతూ, మరోపక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గ్రామంలో మరింత బలోపేతం చేస్తున్నారని కితాబునిచ్చారు. ఇతర గ్రామాలకు ఆదర్శంగా ఇక్కడి నాయకత్వం నిలుస్తుందన్నారు. సీఎం సారథ్యంలో గ్రామాల్లో విస్తృతంగా అభివృద్ధి పనులు జరుగుతు న్నాయన్నారు. ఈ సందర్భంగా రైతులు ట్రాక్టర్లతో నిర్వహించిన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## గుంజీలు చెవులు పట్టుకుని నిరసన

నందిగామ, జనవరి 8, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వానికి గుంజీలు తీస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల సమ్మె 28 రోజులు పాటు సమ్మె చేస్తు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను విచ్చిన్నం చేయటానికి చూస్తుంది. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడం చాలా దుర్మార్గం తక్షణమే ఎస్మా చట్టాన్ని రద్దుచేసి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లి సరళ, సుజాత, వెంకట్రావమ్మ, పిచ్చిమ్మ, వనిత, మహాలక్ష్మి,వేణు, లక్ష్మీ,రాణి, తదితరులు పాల్గొన్నారు.

# నిరూపించు.. క్షమాపణలు చెప్పు.. లేకుంటే దావాను ఎదుర్కో..!

### నేను తిరిగి నిన్ను దూషించను

### మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

### దేవినేని ఉమా ఆరోపణలపై లీగల్ నోటీసులు పంపిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



జి.కొండూరు మేజర్ న్యూస్ : దేవినేని ఉమామహేశ్వరరావు తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలని, నిరూపించకపోతే క్షమాపణలు చెప్పాలని, లేదా న్యాయస్థానంలో పరువునష్టం దావాను ఎదుర్కోవాలని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కొటికలపూడి గ్రామంలో వైయస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం, ఉద్యాన సేకరణ గోదామును ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చూసి ఓర్వలేక నిరాధార ఆరోపణలతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడన్నారు. దేవినేని ఉమాను తిరిగి తను దూషించనన్నారు. తనపై చేసిన ఆరోపణలను గురించి పరువు నష్టం దావా వేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించి లీగల్ నోటీసులకు అతను సమాధానం ఇవ్వలేదన్నారు. పైగా మళ్ళీ తాజాగా పాత పేపర్ క్లిప్పింగ్స్ తో సోషల్ మీడియాలో మరో బూటకపు ప్రచారానికి తెరలేపాడని అన్నారు. వీటిని కూడా కోర్టు దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. చట్టప్రకారం తను తదుపరి చర్యలకు ఉపక్రమిస్తానని స్పష్టం చేశారు. మైలవరం నియోజకవర్గంలో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసే గొప్ప అవకాశం ఆ భగవంతుడు తనకు కల్పించాడన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రావు, మహాత్మా జ్యోతిరావు పూలే, వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలను ఇప్పటికే ఏర్పాటు చేయగా నేడు తాజాగా మైలవరం పట్టణంలో దివంగత నేత వంగవీటి మోహన్ రంగా విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. వీటన్నింటినీ కూడా దేవినేని ఉమా చూసి ఓర్వలేక తనపై అసత్య ప్రచారం చేస్తున్నాడని అన్నారు. తనకు లోపల ఒకటి బయట ఒకటి చెప్పే మాట ఉండదని ఎక్కడైనా ఒకే మాట చెప్తానని వెల్లడించారు. నిజం చెప్పేవాడికి ఉండేది ఒకటే కథ అన్నారు. కానీ కథలు అల్లి చెప్పేవాడికి రోజుకి ఒక కథ ఉంటుందన్నారు.



## 22న రామ జ్యోతులు వెలిగించాలి

నందిగామ, జనవరి 8, మేజర్ న్యూస్ : మండలం లోని అడవిరావులపాడు గ్రామంలో శ్రీరామ క్షేత్ర తీర్థ ట్రస్ట్ పంపించిన అక్షతలను మాజి సర్పంచ్ సూర కొండలు ఆంజనేయ స్వామి దేవాలయ అధ్యక్షులు తోట కొండలు నేతృత్వంలో బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని 500 సంవత్సరాల అయోధ్య ఉద్యమ ప్రజా పోరాటం గురించి వివరించి భక్తులకు గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు ఉద్వేగానికి లోనై జైశ్రీరామ్ అంటూ నినాదాల తో దేవాలయ ప్రాంగణం మార్మోగింది వేలాది మంది భక్తుల ప్రాణాల బలిదానానికి రేపు 22వ తేదీ ముగింపు పడబోతుందని కావున భక్తులందరూ జనవరి22వ తేదీ నాడు ఇళ్లల్లో రామ జ్యోతులు వెలిగించి అక్షతలను తలపై ఉంచుకొని ఇంటిల్లిపాది రామ భజన చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలొ తోట కొండల రావు, సూరా కొండలరావు,ఆకుల నాగేశ్వరావు,ఆకుల వెంకట్రావు, గొట్టెముక్కల లక్ష్మీనారాయణ,రంగిశెట్టి నాగరాజు,ఆకుల తేజ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం గెలుపొంది సత్తా చాటిన మచిలీపట్నం వనిత



మచిలీపట్నం, మేజర్న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖపట్నం కేంద్రంగా మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు జనవరి 6, 7 తేదీలలో క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం బచ్చుపేట ప్రాంతానికి చెందిన మహిళ కనకదుర్గ వివిధ ఆటల పోటీలలో మొదటి స్థానంలో నిలచి మూడు గోల్డ్ మెడల్స్ సాధించారు. 100 మీటర్ల రన్నింగ్ రేసులో గోల్డ్ మెడల్, జావెలిన్ త్రో పోటీలో గోల్డ్ మెడల్, 100 మీటర్ల హార్డెల్స్ గోల్డ్ మోడల్ పొందారు. రాష్ట్రస్థాయిలో మూడు విభాగాలలో కృష్ణా జిల్లా ను మొదటి స్థానంలో నిలిపి విజేతగా నిలిచారు. అంతేకాక జాతీయస్థాయిలో జరిగే పోటీలకు మచిలీపట్నం ప్రాంతానికి చెందిన కనకదుర్గ ఎంపిక కావడం విశేషం గా నిలచింది. గతంలో జాతీయస్థాయిలో పోటీలలో గెలిచి ఇంటర్నేషనల్ పోటీలకు ఎంపిక కాబడ్డారు. విజేతగా నిలిచిన కనకదుర్గ భర్త సత్తార్ కృష్ణాజిల్లా పోలీస్ శాఖ ఆర్ పేట పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. భర్త కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో మరింత ఉత్సాహంతో జాతీయస్థాయిలో విజేతగా నిలిచి కృష్ణా జిల్లా యొక్క పేరు ప్రతిష్టలు దేశవ్యాప్తంగా తీసుకువస్తానని మీడియాకి తెలిపారు.

## కలకొండ సజినికి రసాయనశాస్త్రంలో ఎం.ఫిల్ డిగ్రీ



మచిలీపట్నం, మేజర్న్యూస్ : కృష్ణా విశ్వవిద్యాలయం మచిలీపట్నంలోని రసాయనశాస్త్ర విభాగంలో పూర్తి సమయం పరిశోధన విద్యార్థిగా పనిచేస్తున్న కలకొండ సజిని కి సూక్ష్మ రసాయనశాస్త్రం లో చేసిన పరిశోధనలకు గాను సోమవారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జి. జ్ఞానమని ఎం.ఫిల్ పట్టాను అందించారు. ఈ పరిశోదక విద్యార్థిని "జింక్ ఆక్సైడ్ నానోపార్టికల్స్‌తో వితరణం చెందించబడినటువంటి ద్రవ స్ఫటిక పారా. యన్. ఆక్టయిలోక్సీ బెంజోయిక్ యాసిడ్ యొక్క సంశ్లేషణ, లక్షణలు" అనే అంశం పై తన పరిశోధనలకు గాను ఈ పట్టాను పొందారు. కృష్ణా విశ్వవిద్యాలయ రసాయనశాస్త్ర విభాగధిపతి డా.డి. రామశేఖర రెడ్డి పర్యవేక్షణలో ఆమె ఈ పరిశోధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రసాయనశాస్త్ర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో పాటు, విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జి. జ్ఞానమని, రిజిస్ట్రార్ పి. వీరబ్రహ్మచారి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై.కె. సుందరక్రిష్ణ ఆమెను అభినందించారు.

## గొట్టుముక్కలలో వైసీపీకి షాక్



కంచికచర్ల జనవరి 8 మేజర్ న్యూస్ : కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామ వైకాపా పార్టీ అధ్య క్షుడు గుదేరంగారావు అతని భార్య ఎంపీటీసీ గుదే సరస్వతి ఆయన కుమారుడు బుజ్జి వైకాపాకు పార్టీ కి సభ్యత్వానికి రాజీనామా చేశారు సోమవారం సాయంత్రం రాజీనామా లేఖను ఎండిఓ కి సమర్పించేందుకు సిద్ధమవుగా అప్పటికే ఎంపీడీవో విధులు ముగించుకుని ఇంటికి వెళ్లారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయసు రిత్యా ఆరోగ్యం సహకరించక రాజీనామా చేస్తున్నామని తెలిపారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద అసం తృప్తి కానీ ఇతర మరే కారణాలు లేవని పేర్కొన్నారు ఇంతకాలం ఎమ్మెల్యే ఎమ్మెల్సీ తమ గ్రామ అభివృద్ధికి సహకరించారని వారికి ధన్యవాదాలు తెలు పుతూ పార్టీ సభ్యత్వానికి పూర్తిగా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నట్లు తెలిపారు తాము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లుగా వస్తున్న వార్తలను వారు ఖండించారు.

## సుబ్రహ్మణ్యస్వామి వారికి కావడి పూజ



అవనిగడ్డ మేజర్ న్యూస్ : మోపిదేవిలో వేంచేసి ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మండల పరిధిలోని తుంగలవారిపాలెం గ్రామంలో మాల ధరించి అ య్యప్ప భక్తులు కాలినడకన మోపిదేవి చేరుకుని స్వామి వారికి కావడి పూజ లు నిర్వహించారు. సోమవారం సుబ్రహ్మణేశ్వర స్వామి వారికి అభిషేకం నిమిత్తం పసుపు, కుంకుమ, పాలు, పన్నీరు, చందనం, విభూది వంటి తది తర పూజా సామాగ్రిని కావిడి ద్వారా కాలి నడకన బయలుదేరి స్వామి వారి కి అభిషేకించేందుకు వెళ్ళే తరుణంలో మార్గం మధ్యలో అవనిగడ్డ వంతెన సెంటర్‌లో దివిసీమ సీనియర్ గురుస్వామి తుర్లపాటి రామోహన్‌రావు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ లు కర్పూరంతో హారతులు ఇచ్చి స్వాగతం పలికి టెంకాయలు సమర్పించారు. అనంతరం స్వాములు శరణాలు చెప్పుకుంటూ మోపిదేవి తరలివెళ్లి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పంచదార, పన్నీరు, విభూది, చందనం వంటి తదితర పూజా సామాగ్రితో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ గురు స్వామి ఆది శివాజీ తదితరులు కూడా పాల్గొన్నారు.

## వైసీపీ దోపిడి పాలనతో విసిగిపోయారు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : వైసీపీప్రభుత్వంలో విపరీతంగా పెరిగిన ధరలతో అన్ని వర్గాల ప్రజలకు జీవనం భారంగా మారిందని వైసీపీదోపిడి పాలనతో ప్రజలు విసిగిపోయారని తెలుగుదేశం, జనసేన పార్టీల జిల్లా ఉపాధ్యాక్షులు మండలి వెంకట్రామ్, మత్తి వెంకటేశ్వరరావు లు అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారింటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి టిడిపి, జనసేన పార్టీ నేతలు తెలుగుదేశం, జనసేన పార్టీల మిని మానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి టిడిపి, జనసేన పార్టీల ఆద్వర్యంలో ఏర్పడే ప్రభుత్వంలో ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చేందుకు మద్దతు తెలుపుతున్నారని, ఏ ప్రాంతం వెళ్ళిన ఆ ప్రాంత ప్రజలు నీరాజనాలు పలుకడమే కారణం అని, బిసిల భవిష్యత్తుకు గట్టి పునాది వేసేందుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్.సి సెల్ నాయకులు ఎం ఆదినారాయణరావు, ఆది, బడె సుబ్బారావు, మండలి రాంమోహా న్‌రావు, బచ్చు రఘునాధ్, గుగ్గిళం శ్యామ్ కుమార్, దాసినేని శ్రీనివాసరావు లతో పాటు పెద్ద ఎత్తున ఆ పార్టీల నేతలు పాల్గొన్నారు.

# నాలుగు సార్లు అభివృద్ధి చేతగాని వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు





నందివాడ మేజర్ న్యూస్: బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ, గడప గడపకు తెలుగు దేశం పార్టీ కార్యక్రమాన్ని గుడివాడ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ వెనిగండ్ల రాము, రావి వెంకటేశ్వరరావు,మాజీ మంత్రి పిన్నమ నేని వెంకటేశ్వరరావు, జనసేన నియోజికవర్గ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ నా యకత్వంలో నందివాడ మండలం చినలింగాల గ్రామంలో సోమ వారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడివాడ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు దా రుణ పరిస్థితులలో జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రజలకు కనీస మౌలిక వస తులు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. గ్రామాలలో కనీస వైద్య సదు పాయాలు కూడ కరువయ్యాయని జగన్ రెడ్డి పరిపాలన ఆటవిక రాజ్యాన్ని తలపిస్తుందని ఆయన విమర్శించారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రాబోయే రోజుల్లో తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైద్యంపై దృష్టి సారిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడు తూ వైసీపి ప్రభుత్వంలో అంతులేని అవినీతి, అరచకాలు, దోపిడీలు జరిగా యని ఈ అరాచకాలకు పాల్పడిన వారిని ఎవరినీ వదిలపెట్టే ప్రసక్తి లేదన్నా రు. నియోజిక వర్గంలో అభివృద్ధి లేకుండా చేసి ప్రజల జీవన పరిస్థితులను అస్తవ్యస్థం చేశారని దుయ్యబట్టారు. చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్య మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని రాష్ట్రప్రజలు తెలుగు దేశం పార్టీని ఆదరిస్తున్నారు. కొడాలి నాని ఎన్నికల సమయంలో తప్ప గ్రామాలలో తిరిగిన ధాఖలాలు లేవన్నారు. ప్రజల సమస్యలను కొడాలి నాని గాలికి వదిలేశాడన్నారు. వైసీపి ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని కనీసం రైతు సమస్యలపై ప్రభుత్వ పెద్దలకు అవగాహన లేదని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గుడివాడ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ కొడాలి నాని ప్రవర్తనతో ప్రజలు విసిగిపోయి ఉన్నారు. కనీసం గ్రామాలలో పరిస్థితులను పట్టించుకునే స్థితిలో కొడాలి నాని లేడన్నారు. వెనిగండ్ల రాము అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. రైతుల సాగునీటి కష్టాలపై స్పందించి వారి కష్టాలు తీర్చిన వ్యక్తి వెనిగండ్ల రాము. 2024 ఎన్నికలలో జనసేన, టీడిపి ఉమ్మడిగా వెనిగండ్ల రాము గెలిపించుకుంటాం ఈ కార్యక్రమంలో నందివాడ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ధానేటి సన్యాసిరావు,మాజీ ఎంపిపి చాట్రగడ్డ రవి, మాజీ ఎంపిపి కొలకలేటి భవానీ ప్రసాద్,మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఆరెకపూడి వెంకట రామశాస్త్రి, నియోజికవర్గ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు కాకరాల సురేష్,కష్టర్ ఇన్చార్జ్ తాతినేని మురళి,పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మద్దాలి ఇశాక్,అంగన్వాడి నియోజికవర్గ అధ్యక్షురాలు కొల్లి రమ్య,యార్లగడ్డ రవి,కొల్లి వెంకట కృష్ణారావు,నందివాడ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు రామపూడి సాల్మన్ రాజు, చినలింగాల సర్పంచ్ దాసం రాంబాబు, కె. సతీష్, రమణ, ఎస్.శ్రీను, తుమ్మల పల్లి సర్పంచ్ సింగాల రాధాకృష్ణ, రామాపురం మాజీ సర్పంచ్ ఏసుపాదం,కొల్లి సుధాకర్ తెలుగు దేశం పార్టీ ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేకే వృద్ధాశ్రమంలో ఇబ్రహీం జన్మదిన వేడుకలు



నందిగామ, జనవరి 8, మేజర్ న్యూస్ : మండలం లోని మాగల్లు కేకే వృద్ధాశ్ర మంలో మైలవరం నియోజ కవర్గ మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ ఇబ్రహీం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వృద్ధుల సమ క్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్న వితరణ ప్రారంభించారు. కుటుంబ సభ్యులతో విచ్చేసిన ఇబ్రహీం కు ఆశ్రమ నిర్వా హకులు కరిముల్లా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం ఆశ్రమ నిర్వా హకులు, పార్లమెంట్ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ కరిముల్లా, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ కరిముల్లా, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధులు, నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ



గన్నవరం, జనవరి 8, మేజర్ న్యూస్ : గన్నవరం రాయ్ నగర్‌లోని విశ్వ భారతి కోచింగ్ సెంటర్ ప్రిన్సిపల్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్ డి లాల్ ఆదివారం రాత్రి విజయవాడలోని పలు ప్రాంతాల్లో ఫుట్ పాత్ పై నిద్రిస్తున్న పలువురు వృద్ధులు, దివ్యాంగులు, నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్య క్రమాల్లో చురుగ్గా పాల్గొని పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఎస్ డి లాల్ గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి ఏటా సు మారు వందమందికి పైగా వృద్ధులు, యాచకులు, నిరాశ్రయులకు శీతాకాలం లో చలిని కాచుకునేందుకు దుప్పట్లు పంపిణీ చేయడం ఆనవ్వాయితిగా వస్తోం ది. తన కుటుంబ సభ్యుల సహకారంతో ఈ సంవత్సరం కూడా విజయవా డలోని పలు ప్రాంతాల్లో ఆయన దుప్పట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా తన కోచింగ్ సెంటర్లో విద్యార్థులకు అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తూ, భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు తన వంతు పాత్ర పోషి స్తున్నారు. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా దళితు లు, మైనార్టీలు, పేదలకు ఎక్కడ అన్యాయం జరిగిన వారి తరపున పోరాటం చేస్తూ వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నారు. పలు విధాలుగా సమాజ సేవ చేస్తున్న ఎస్‌డిలాల్, ఆయన కుటుంబ సభ్యులను అభినందిస్తున్నారు.

## ఘనంగా అచ్చి కొండలరావు ప్రథమ వర్ధంతి



నందిగామ, జనవరి 8, మేజర్ న్యూస్: పట్టణంలో నెహ్రూ నగర్‌లో అచ్చి కొండలరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్ట ణానికి చెందిన అచ్చి రవి, అ చ్చి శేషగిరిరావు శేషు ల తండ్రి కొండలరావు ఏడాది క్రితం మృతి చెందారు. సోమవారం కోనాయపాలెం రోడ్డులోని వారి గృహంలో కొండలరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పలువురు నియోజకవర్గ మండల స్థాయి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను బాధిత కుటుంబాలకు పరిహారం అందజేత



గుడివాడ, మేజర్ న్యూస్: మిచౌంగ్ తుఫాను తీవ్రత వల్ల ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్న గుడివాడ రూరల్ మండలం లోని ఉప్పలపాటి కృష్ణవేణి (దొండపాడు), బొడ్డు రాజేశ్వరి (వలివర్తిపాడు) కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ. 10వేలు ఆర్థిక సహాయాన్ని ఎంపీపీ గద్దె పుష్ప రాణి, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి, జెడ్పీటీసీ సభ్యులు గోళ్ళ రామకృష్ణ చేతుల మీదగా బాధిత కుటుంబాలకు సోమవారం చెక్కులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటరమణ, డిప్యూటీ తహశీల్దార్ కిషోర్, వీఆర్వో శ్యాంబాబుపాల్గొన్నారు.

## కుమ్మరి బాబూరావు ఆదరణ కూడిక



జి.కొండూరు మేజర్ న్యూస్ : కొండపల్లికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కుమ్మరి నాగరాజు తండ్రి కుమ్మరి బాబూరావు ఆదరణ కూడిక కార్యక్రమం సోమవారం జరిగింది. కొండపల్లి ఆర్.సి.ఎం కాలనీలో జరిగిన ఈ కార్యక్రమానికి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విచ్చేశారు. బాబూరావు చిత్రపటానికి పుష్పములు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. బాబూరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

# అంగన్వాడీ సిబ్బందిపై ఎస్మా ప్రయోగం దుర్మార్గం



## గన్నవరంలో అంగన్వాడీల ధర్నాకి మద్దతు తెలిపిన టీడీపీ రాష్ట్ర రైతు సంఘాల నేతలు

**గన్నవరం, జనవరి 8, మేజర్ న్యూస్ :** అంగన్వాడీలకు జీతాలు పెంచకుండా వారిపై ఎస్మా ప్రయోగించడం దారుణమని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు గన్నవరం నియోజకవర్గ ఇంచార్జ్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో సోమవారం ఉదయం గత 28 రోజులుగా జీతాలు పెంచాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలనే ప్రధాన డిమాండ్లతో గన్నవరం ఐ.సి.డి.యస్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ సిబ్బందికి రాష్ట్ర టి.డి.పి రైతు సంఘాల నేతలు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, బాపులపాడు మండల టి.డి.పి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, మండల టి.డి.పి ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్ తదితరులు సిబిరానికి హాజరై మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ హయాంలో 2014 నాటికి రూ. 4,200గా ఉన్న అంగన్వాడీల జీతాన్ని 150 శాతంపెంచి అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రూ.10,500 చేశారని, జగన్మోహన్ రెడ్డి 9.5 శాతంతో కేవలం రూ.1,000 మాత్రమే పెంచారని, వైసీపీ పాలనలో అంగన్వాడీలు మాత్రమే కాదు, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు కె.జి.బి.వి ఉద్యోగులు, ఉపాధిహామీ సిబ్బంది అందరూ ఆందోళన బాటలో ఉన్నారని, వైసీపీ పాలనలో ఇంటి ఖర్చులు, ధరలు నాలుగు రెట్లు పెరిగాయని, న్యాయపరమైన డిమాండ్లతో సమ్మె చేపట్టిన అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకపోతే దాని ఫలితం జగన్మోహన్ రెడ్డి తప్పక అనుభవించాల్సిందేనని రాబోయే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో అంగన్వాడీలు ఐకమత్యంగా ఉండి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని చిత్తు చిత్తుగా ఓడించి, రాబోయే ఎన్నికల్లో టి.డి.పి – జనసేన ప్రభుత్వంలో తమ సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గన్నవరం నియోజకవర్గ ఎ.పి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు యస్.రమాదేవి మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 450 అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయని వీటి తాళాలు పగులగొట్టి ఇప్పుడు మామీద ఎస్మా ప్రయోగించడం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అంతులేని అరాచకానికి నిదర్శనమని, మేమేమన్నా సమాజంలో బందిపోట్లమా, తీవ్రవాదులమా గౌరవ వేతనం తీసుకొనే మామీద ఎస్మా చట్టం ఎలా ప్రయోగిస్తాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మా డిమాండ్లు పరిష్కరించేవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని తెల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్.పి.టి.సి సభ్యులు వేగిరెడ్డి పాపారావు, రైతు నాయకులు కలపాల రాధాకృష్ణ, మజ్జిగ నాగరాజు, కొండపల్లి వెంకన్న, గార్లపాటి రాజేశ్వరరావు, చిలకపాటి శ్రీనివాసరావు, యనమదల శ్రీనివాసరావు, అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్ళు జి.రజని, ఎ.కనకదుర్గ, యమ్.శాంతకుమారి, కె.ఉమాదేవి, గంటా.లక్ష్మీ, సి.ఐ.టి.యు నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, మురపా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో కాలనీలో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం




**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ టిడ్కో కాలనీలో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైనట్టు సీపీఎం పార్టీ కార్యదర్శి ఆర్సిపి రెడ్డి, ఐద్వా కార్యదర్శి పి రజిని విమర్శించారు. సిపిఎం పార్టీ నాయకులు టిడ్కో కాలనీని సోమవారం సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేలాదిమంది నివాసం ఉంటున్నా ఇప్పటికి కూడా సరైన మౌలిక వసతులు ప్రభుత్వం కల్పించడంలో విఫలం అయిందన్నారు. ప్రధానంగా మంచినీటి సమస్య, విపరీతంగా దోమల వ్యాప్తి, డ్రైనేజీ నీటి పారుదల లేమి, వీధిలైట్లు లేక దొంగతనాలు, విషసర్పాల సంచారం ఎక్కువగా ఉన్నట్లు చెప్పారు. వాటర్ ట్యాంక్ పూర్తి చేయకుండా కాలనీని ప్రారంభించడంతో నీటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. డంపింగ్ యార్డు, స్మశానానికి స్థలాలు లేవు, రవాణా వసతిలేక వృద్దులు పెన్షన్ తీసుకోవటానికి 100 రూపాయలు ఖర్చుపెట్టుకుని గుడివాడకు రావలసిన దుస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వాలంటీర్ల ద్వారా అక్కడే రేషన్, పింఛన్ డిమాండ్ చేశారు. ఒక్కొక్క బ్లాక్ కి బోర్వెల్ వేయాలని అప్పటి వరకూ ట్యాంకర్లతో నీటిని సప్లై చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ సీపీఎం పార్టీ కార్యదర్శి సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు రేపానికొండ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్మా ప్రయోగిస్తే ప్రత్యక్ష కార్యాచరణ ప్రకటిస్తాం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ వర్కర్స్ న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం ఎస్మా చట్టం ను ప్రయోగిస్తామని చెప్పడం వారి చేతకానితనానికి నిదర్శనం అని జనసేన నేతలు తీవ్రంగా విమర్శించారు.గత 28 రోజులు గా అంగన్వాడీ వర్కర్స్ చేస్తున్న సమ్మె కు మద్దతుగా సోమవారం జనసేన నేతలు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నేతలతో చర్చలు జరపాల్సిన మంత్రులు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి లండన్ టూర్‌కి 22 కోట్లు, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి 114 కోట్లు ఖర్చు పెట్టిన ఈ ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్స్ అడుగుతున్న న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించడానికి ముందుకు రాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని, జగన్ మోహన్ రెడ్డి మొండి వైఖరికి నిదర్శనం అని, మహిళా లోకం కన్నెర్ర చేస్తే ఇలాంటి నియంతలు దేశం వదిలి పారిపోవాల్సిందేనని చెప్పారు. ఎస్మా లాంటి చట్టాలు ఎన్ని ప్రయోగించినా భయపడే వారు లేరని, అంగన్వాడీ నేతలను అరెస్ట్ చేస్తే, జనసేన పార్టీ దీక్షలు చేస్తూ నిరసన వ్యక్తం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు,జనసేన నాయకులు మాదివాడ వెంకట కృష్ణ (క్రిస్టియన్ )ఎంపీటీసీ బొప్పన భాను, సీనియర్ నాయకులు రాజనాల వీరబాబు, మోదుమూడి గ్రామ పార్టీ అధ్యక్షులు బచ్చు వెంకట నారాయణ, అన్నపరెడ్డి యేసు, తోట ఆంజనేయులు, సనకా గోపాలరావు. అడపా ప్రభాకర్, కమ్మిలి సాయి భార్గవ, పప్పుశెట్టి శ్రీను పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి విలేకరికి అక్రిడిటేషన్లు జారీ చేస్తాం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిబంధనలను సడలించి అర్హులందరికీ అక్రిడిటేషన్లు జారీ చేస్తాం అని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. మచిలీపట్నం నియోజకవర్గ ప్రింట్ & ఎలక్ట్రానిక్ జర్నలిస్టులతో మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో మెంబర్ కొల్లు రవీంద్ర ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జర్నలిస్టులతో చిట్ చాట్ చేసిన కొల్లు రవీంద్ర జర్నలిస్టుల సాధక బాధలు అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలను కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకువెళ్లిన పలువురు జర్నలిస్టులు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కఠినమైన నిబంధనలతో మీడియా అక్రిడిటేషన్ల జారీలో భారీగా కోత విధించారని పలువురు జర్నలిస్టులు తెలిపారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిబంధనలను సడలించి అర్హులందరికీ అక్రిడిటేషన్లు జారీ చేస్తామని కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్లతో పాటు నివేశన స్థలాలు కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని జర్నలిస్టులను కొల్లు రవీంద్ర కోరారు.

## పాఠశాలల్లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** గంగినేని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు సోమవారం ఉదయం నుంచే సంక్రాంతి శోభ కనిపించింది ఆడపిల్లలు సంప్రదాయబద్ధంగా దుస్తులు ధరించి ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు విద్యార్థులు ముగ్గుల పోటీలు భోగిమంటలు చెరుకు గడలతో హరిదాసుల వేషం గంగిరెద్దుల వేషం పలువురుని ఆకట్టుకుంది గాలిపటాలను ఆనందహేళలతో విద్యార్థులు ఎగరవేశారు రంగవల్లుల భోగి మంటలుచుట్టూ విద్యార్థులు వేసిన కోలాటం పలువురుని ఆకట్టుకుంది ఈ కార్యక్రమాలలో గంగినేపాలెం ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఎంపీటీసీ సభ్యులు పిల్లి ప్రసాద్ తెలుగు ఉపాధ్యాయులు నాగరాజు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు అంతకుముందు బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీటీసీ సభ్యులు పిల్లి ప్రసాద్ సచివాలయ సిబ్బంది బి.ఆర్ అంబేద్కర్ కు చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు విద్యార్థులకు అంబేద్కర్ పై వ్యాసరచన పోటీలు ముగ్గుల పోటీలు గాలిపటాల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో నాగరాజు ఇందిరా కమల కుమారి భాష వెంకటేశ్వరరావు రేఖ లత సునీత రమ రమాదేవి సచివాలయ సిబ్బంది పలువురు గ్రామస్తులు విద్యా కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడుకు పడాల రామారావు స్మారక పురస్కారం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లా, ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ కు స్వాతంత్ర సమరయోధులు పడాల రామారావు స్మారక పురస్కారాన్ని రాజమహేంద్రవరంలో జరిగిన పడాల రామారావు శతజయంతి ఉత్సవాలు సందర్భంగా అందజేశారు. రాజమహేంద్రవరంలోని కందుకూరి వీరేశలింగం ఆస్తిక డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు పడాల వీరభద్రరావు, కేంద్ర సాహిత అకాడమీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వివిధ సామాజిక సమస్యల పట్ల స్పందిస్తున్నందుకుగానూ ఈ పురస్కారాన్ని జంపాన శ్రీనివాసగౌడు కు అందజేశారు.

# హోం ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోండి




**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 8, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అతి ముఖ్యమైనదని.. వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల సౌకర్యార్థం భారత ఎన్నికల సంఘం కల్పించిన హోం ఓటింగ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు కోరారు. సోమవారం పింగళి వెంకయ్య సమావేశమందిరంలో భారత ఎన్నికల సంఘం-సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధ్యక్షతన జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటు నమోదు, పీడబ్ల్యూడీ (పర్సన్స్ విత్ డిజబిలిటీ) మార్కింగ్, హోం ఓటింగ్ తదితరాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం 40 శాతం, అంతకంటే అధిక వైకల్యమున్న వారికి, 80 ఏళ్లు, ఆపై వయసున్న వయోవృద్ధులకు ఇంటిదగ్గరి నుంచే ఓటు వేసే హోం ఓటింగ్ సౌకర్యాన్ని అందుబాటులో ఉంచిందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటు హక్కు వినియోగించుకోవడం ముఖ్యమని.. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ మార్గాలతో పాటు బీఎల్‌వోల ద్వారా తమ ఓటు వివరాలు తెలుసుకోవాలన్నారు. ఒకవేళ ఓటు నమోదు కాకుంటే వెంటనే నమోదు చేయించుకోవాలన్నారు. 40 శాతం, అంతకంటే అధిక వైకల్యమున్న వారు, 80 ఏళ్లు, ఆపై వయసున్న వయోవృద్ధులు ఇంటిదగ్గరి నుంచే హోం ఓటింగ్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు తప్పనిసరిగా ఫారం 8 సహాయంతో పీడబ్ల్యూడీ మార్కింగ్ చేయించుకోవాలని సూచించారు. ఈ అంశంపై విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘాలు తమ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో హోం ఓటింగ్ విధానాన్ని పూర్తిస్థాయిలో పటిష్టంగా అమలుచేసేందుకు ఏర్పాట్లు చేయనున్నామని.. సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పోలింగ్, భద్రతా సిబ్బంది ఉన్న ప్రత్యేక బృందం హోం ఓటింగ్‌లో భాగస్వామ్యమవుతుందని.. వీడియోగ్రఫీ కూడా చేయడం జరుగుతుందని వివరించారు. త్వరలో ఓటు, పోలింగ్ స్టేషన్ వివరాలను తెలియజేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి.కామరాజు, జిల్లా యువజన సంక్షేమ అధికారి, స్వీప్ నోడల్ అధికారి యు.శ్రీనివాస్‌లతో పాటు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేమూరి బాబూరావు, కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు, విజువల్లీ ఛాలెంజ్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీంద్రబాబు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు బి.రమేష్, ఎస్‌కే చాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.



## షూటింగ్‌లో స్వర్ణ పతక విజేత తమన్యుకు అభినందనలు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 8, మేజర్ న్యూస్ :** 2023, డిసెంబర్ 27 నుంచి 2024, జనవరి 1 వరకు మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన 67వ జాతీయ స్కూల్ గేమ్స్ ఛాంపియన్‌షిప్ షూటింగ్ విభాగంలో స్వర్ణ పతకం సాధించిన విజయవాడకు చెందిన 12 ఏళ్ల తమన్యు సిరంగినిని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అభినందించారు. తమన్యు సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్.డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ తమన్యు భవిష్యత్తులోనూ జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో సత్తా చాటి.. పతకాలు కైవసం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నేతృత్వంలో క్రీడారంగ అభివృద్ధికి కూడా అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచిస్తూ తమన్యుకు శుభాకాంక్షలు తెలియజేశారు. కోచ్ ఎం.సుబ్రమణ్యేశ్వరరావును కూడా కలెక్టర్ అభినందించారు. రాష్ట్రానికి చెందిన మరో ఇద్దరు క్రీడాకారులతో కలిసి తమన్యు నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-14 టీమ్ ఈవెంట్‌లో 1229.9 పాయింట్లు సాధించి స్వర్ణం సాధించినట్లు కోచ్ తెలిపారు. అదే విధంగా అండర్-14 కేటగిరీలో వ్యక్తిగత విభాగంలో 412.9 స్కోర్ సాధించి జాతీయస్థాయిలో నాలుగో స్థానం కైవసం చేసుకున్నట్లు వెల్లడించారు. తమన్యు విజయవాడ ఫిట్‌జీ ఇంటర్నేషనల్‌లో ఏడో తరగతి చదువుతోంది. తమన్యు తండ్రి ప్రదీప్ ఇన్ కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నారు. అభినందన కార్యక్రమంలో డి ఆర్ ఓ ఎస్ వి నాగేశ్వరరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. కె.విద్యాసాగర్, కోచ్ ఎం.సుబ్రమణ్యేశ్వరరావు, తమన్యు తల్లి చందన పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి స్పందనలో 161 అర్జీలు నమోదు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 8, మేజర్ న్యూస్ :** జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి.. నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, డీఆర్‌వో ఎస్.వి నాగేశ్వరరావులు అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. స్పందనలో 161 అర్జీలు నమోదు కాగా వీటిలో రెవెన్యూ విభాగానికి సంబంధించి 84, పోలీస్ శాఖకు సంబంధించి 19 అర్జీలు వచ్చాయి. పంచాయతీరాజ్-7, పౌర సరఫరాలు-6, హౌసింగ్-5 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో స్వీకరించిన ఆర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరం ఉండాలన్నారు. అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని స్పష్టం చేశారు. స్పందనలోనే కాకుండా జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో నమోదు అవుతున్న అర్జీలను కూడా అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అర్జీదారుల వినతులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా, జవాబుదారీతనంతో విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అన్నారు. స్పందనలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ సబ్సిడీలు ఇచ్చే విధంగా చర్యలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రైతుకు ఇన్సూరెన్స్ ఇన్‌పుట్ సబ్సిడీలు, సాగు నీరు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నేతలు విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతాంగం సమస్యలపై నియోజకవర్గం రైతు విభాగ అధ్యక్షులు బావిరెడ్డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజావేదికతో కూల్చివేతలు మొదలు పెట్టి రాష్ట్రాన్నే కూల్చేశారని, రాష్ట్రంలో ఇటీవల సంభవించిన మిచాంగ్ తుఫాన్‌లో తడిచిన ధాన్యాన్ని సంపూర్ణ మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతులకు మినుము పంట తడుపుకోవడానికి సాగు నీరు విడుదల చేయాలని, గతంలో నియోజకవర్గంలో వైసిపి నాయకులు కాలువల మరమత్తులు డ్రైనేజీల మరమత్తులు పనులు చేయకుండానే బిల్లులు చేయించుకున్నారని, దీంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని ఇప్పటికైనా పంట కాలానికి ముందే కాలువలు, డ్రైనేజీ మరమత్తులు నిర్వహించి అవుట్‌ఫాల్స్ సూయిజ్ పనులు చేసేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతాంగ ప్రభుత్వం అని చెప్పుకునే వైసిపి ప్రభుత్వం రైతులను నట్టేటా ముంచేశారని, గత తెలుగుదేశం ప్రభుత్వంలో నీటి సంఘాల ద్వారా కాలువల మరమత్తులు రైతుల భాగస్వామ్య సూచనలతో చేయడం జరిగిందన్నారు. బిల్లులు చేయించుకోవడం తప్ప రైతులకు ఉపయోగపడే ఏ ఒక్క పని కూడా చేపట్టలేదని వేల ఎకరాల పంట పొలాలకు నీరు అందక గత గత 4 సంవత్సరాలుగా వేల ఎకరాలు బీడుగా మారాయని రైతులు వ్యవసాయం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారని గత సంవత్సరం డిసెంబర్ నెలలో వచ్చిన తుఫాన్ వల్ల



నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ గానీ, ఇన్‌పుట్ సబ్సిడీ కానీ రైతులకు అందలేదని, రైతాంగాన్ని పట్టించుకోని ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అని, ముఖ్యమంత్రి నాయకులు కలిసి ఆడుదాం ఆంధ్రాతో నష్టపోయిన రైతాంగంతో ఆటలు ఆడుకుంటున్నారన్నారు. రైతులకు, మహిళలను ఇబ్బంది పెట్టిన ప్రభుత్వాలు ఎక్కడా గట్టెక్కలేదన్నారు. అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె, మున్సిపాలిటీ కార్మికులు చేస్తున్న సమ్మెలపై దృష్టి పెట్టి ప్రభుత్వ పాలనలో రైతులకు సబ్సిడీపై ఇచ్చే డిప్ ఇరిగేషన్ వ్యవసాయ పరికరాలు, నీళ్ళ ఇంజన్‌లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతుకు ఉపయోగపడని భరోసా కేంద్రాలు పెట్టారని, వీటి వల్ల రైతులకు ఏ మాత్రం ఉపయోగం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్.పి.టి.సి కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్రా సుధాకర్, మేడికొండ విజయ్, యలవర్తి చిన్న, వెంకటేశ్వరరావు (యర్రబ్బాయి) గుంటూరు వినయ్, రేమాల బాబురావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సొసైటీ భవనాన్ని - నూతన క్యాష్ కౌంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**నందిగామ, జనవరి 8, మేజర్ న్యూస్ :** పట్టణంలో కేడీసీసీబీ నిధులు రూ.9 లక్షల అంచనా వ్యయంతో ఆధునికరించబడిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం యొక్క భవనాన్ని, అదనపు కౌంటర్లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో సహకార సంఘాలు మరింత బలోపేతమయ్యాయని.. రైతుల సంక్షేమం, అభివృద్ధికి జగనన్న ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. గత 5 ఏళ్ల క్రితం నందిగామ ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం రూ.10 కోట్ల టర్నోవర్ లో ఉందని.. ఈ నాలుగేళ్లలో రూ.19 కోట్ల టర్నోవర్‌ను సాధించిందని.. 5 ఏళ్ళ క్రితం రూ.40 లక్షల అప్పుతో కొనసాగిన సొసైటీ.. నేడు రూ.39 లక్షల ఆదాయంతో లాభాల బాటలో నడుస్తుందన్నారు. కమర్షియల్ బ్యాంకులతో పోటీపడుతూ కేడిసిసిబి రుణాలను అందిస్తుందని కేవలం రైతులకే కాకుండా కర్షక మిత్రా, యల్.టి, విద్యా, వ్యాపార రుణాలను తక్కువ వడ్డీకే ఇతరత్రా రుణ సదుపాయాలను కల్పిస్తుందని.. అందరూ కేడీసీసీబీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు వ్యవసాయ సొసైటీలు పుట్టినిల్లుగా సేవలందిస్తున్నాయని.. సహకార సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. నందిగామ వ్యవసాయ పరపతి సంఘం భవనాన్ని అత్యాధునికంగా



తీర్చిదిద్దిన సొసైటీ చైర్మన్ పాములపాటి రమేష్ ని, సిబ్బందిని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ని సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు, మేనేజర్, పలువురు రైతులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, వైస్ చైర్మన్, మాజీ సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్ లు, మున్సిపల్ వైస్ చైర్మన్, పలువురు రైతులు, మేనేజర్, సీఈవో తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా కోట వీరబాబు



**నందిగామ, జనవరి 8, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకుడు, ఉమ్మడి కృష్ణాజిల్లా లో రెండు పర్యాయాలు ప్రధాన కార్యదర్శి గా పని చేసిన కోట వీరబాబును రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శిగా రాష్ట్ర తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు నియమించారు. వీరబాబు ఒక ప్రకటనలో తన నియామకమునకు ఆమోదించిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులునారా చంద్రబాబునాయుడు కి, జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి, తన నియామకమునకు సహకరించిన నందిగామ నియోజకవర్గ ఇన్చార్జ్ తంగిరాల సౌమ్య కి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు కి,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీరఘురాంకి, సీనియర్ తెలుగుదేశం నాయకులుకేశినేని శివనాద్(చిన్ని)కి ధన్యవాదాలు తెలియజేశారు.